నేటి దినపత్రిక
# సూర్య
శనివారం
30 డిసెంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



# గిద్దలూరు నుంచి పోటీకి బాలినేని..

సార్వత్రిక ఎన్నికల్లో ప్రకాశం జిల్లా వైకాపా నుంచి పోటీచేసే అభ్యర్థుల జాబితాలు రోజురోజుకు మారిపోతున్నాయి. అధిష్టానం నిబంధనలు వాటికి విరుద్ధంగా స్థానిక పరిస్థితులు.. ఇలాంటి తరుణంలో ఒకటి రెండు రోజుల్లో జాబితాకు క్లారిటీ వస్తుందని అనుకున్న తరుణంలో కొన్ని నియోజకవర్గాలలో జాబితాకు తాత్కాలిక బ్రేక్ పడింది. బాలినేని శ్రీనివాసరెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి మధ్య అంతర్గత పోరు వైకాపాను ప్రమాదపు అంచునకు తీసుకువెళుతున్నాయని క్యాడర్ అంటుంది. మరో వైపు మాగుంట పోటీ చేయకుంటే తాను ఒంగోలులో పోటీ చేయనని బాలినేని వైకాపా అధిష్టానానికి తేల్చిచెప్పడం నేడు మరో చర్చకు దారితీసింది.

- సూచించిన వైకాపా అధిష్టానం
- హైదరాబాద్ వెళ్లిపోయిన బాలినేని శ్రీనివాసరెడ్డి
- అసంతృప్తితో ముగిసిన శుక్రవారం మంతనాలు
- కొలిక్కిరాని ప్రకాశం వైకాపా అభ్యర్థుల జాబితా
- బాలినేని, వై.వి మధ్య అంతర్గత పోరుతో గందరగోళం
- కనిగిరి, మార్కాపురం, యర్రగొండపాలెం, ఒంగోలు అభ్యర్థులపై తాత్కాలిక బ్రేక్
- నూతన సంవత్సరం వేడుకల తరువాత నిర్ణయం

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ప్రకాశం జిల్లాలోని వైకాపా పోటీ అభ్యర్థుల జాబితాకు తాత్కాలిక బ్రేక్ పడింది. గత రెండు వారాలుగా అధిష్టానం కసరత్తు చేస్తున్నా కొలిక్కి రావడం లేదు. ఇందుకు ప్రధాన కారణం తొలి నుంచి బాలినేని శ్రీనివాసరెడ్డి, వైవి సుబ్బారెడ్డి వర్గాలుగా ప్రకాశం జిల్లాలోని వైకాపా నాయకులు విడిపోయారు. ఈ క్రమంలో నాయకులు ప్రోత్సాహంతోనే సిట్టింగ్ ఎమ్మెల్యేలపై సైతం సొంత పార్టీ వర్గీయులు తిరుగుబాటు ఎగురవేసినా వాటిని తొలి నుంచి సరిచేయాల్సిన అధిష్టానం పట్టనట్లు వ్యవహరించడం నేడు ప్రమాదంగా మారింది. ఈకోవలోనే ఇటీవల సంతనూతలపాడు, కొండపి ఇన్‌చార్జ్‌ల మార్పు వ్యవహారంలో బాలినేని ప్రమేయం లేకుండా వైవి సుబ్బారెడ్డి సూచనల మేరకు జరిగిందని చర్చ జరుగుతున్న తరుణంలో ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు, కొండపి మాజీ ఇన్‌చార్జ్ మాదాసి వెంకయ్యలు



అధిష్టానం తీరును నేటికి తప్పుపడుతున్నారు. అయితే కొత్తగా సమస్య పరిష్కారం అయిందని ఒంగోలు నుంచి బాలినేని శ్రీనివాసరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించిన 24 గంటలలో వైకపాలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.

**మాగుంట పోటీ చేయకపోతే ఒంగోలులో పోటీ చేయను!**

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పోటీ వ్యవహారంలో వైకాపా అధిష్టానం కఠినంగా ఉంది. డబ్బులు, డిపాజిట్, విపక్షాలపై సమావేశాలు నిర్వహణ వంటి నిబంధనలతో కూడిన వాటి వైకాపా అధిష్టానం ఎంపి మాగుంట ముందు పెట్టింది. అయితే వైకాపా అధిష్టానం నిబంధనలను మాగుంట వ్యతిరేకించడంతో ఎవరు ఎంపిగా పోటీ చేస్తారనేది

మిగతా 3లో

## హామీల అమలులో
# సీఎం జగన్ ఫెయిల్

**నవరత్నాలు నవమోసాలు**

**730 హామీలలో 109 మాత్రమే అమలు**

**తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**



పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రతిపక్ష నేతగా సీఎం జగన్ నవరత్నాలు-మ్యానిఫెస్టో పాదయాత్ర హామీల అమలులో 85 శాతం ఫెయిల్ అయ్యారని, ఇచ్చిన 730 హామీల్లో అమలు చేసింది 109 మాత్రమేనని తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 'నవరత్నాలు- మ్యానిఫెస్టో- జగన్ రెడ్డి పాదయాత్ర' హామీల అమలులో ఫెయిల్.. నవరత్నాలు, నవ మోసాలయ్యాయి' పేరుతో రూపొందించిన 152 పేజీల పుస్తకాన్ని విడుదల చేసి, ఆయా మండలాల నేతలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక కేవలం 15 శాతం హామీలనే నెరవేర్చి.. 85 శాతం హామీలను విస్మరించడం వంచన కాదా అని ప్రశ్నించారు. వైకాపా మ్యానిఫెస్టోను బైబిల్‌తో పోల్చిన జగన్ దాన్నెందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మాటమీద నిలబడకపోతే పదవికి రాజీనామా చేయాలని గతంలో ప్రగల్భాలు పలికిన జగన్... ఇచ్చిన హామీల్ని అమలు చేయనందుకు లెంపలేసుకొని సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మద్యపాన నిషేధం, అయిదేళ్లలో 25 లక్షల ఇళ్ల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి అమ్మఒడి, ఆరోగ్యశ్రీ సహా వివిధ వర్గాలు,

మిగతా 3లో

# టిడ్కో గృహాల లబ్ధిదారులారా తరలిరండి

**ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల పిలుపు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగర పేద ప్రజల స్వంత ఇంటి కలను సాకారం చేసేందుకు గత తెదేపా ప్రభుత్వంలో చంద్రన్న నిర్మించిన 4128 టిడ్కో గృహాల పెండింగ్ పనులను పూర్తి చేయకుండా లబ్ధిదారులను మోసం చేసిన సందర్భంగా లబ్ధిదారులు తరుపున పోరాడేందుకు శనివారం ఉదయం 11.00 గంటలకు కొత్తపట్నం రోడ్డు చింతల గ్రామం టిడ్కో గృహ సముదాయాల వద్ద టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నిరసన చేపట్టనున్నారు. కావున టిడ్కో గృహ లబ్ధిదారులు తరలివచ్చి మద్దతు తెలియ జేయాలని కోరారు.

## తెదేపాతోనే ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి సాధ్యం: మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

6లో...





# కార్పొరేటర్లు గరంగరం

- ఇంజినీరింగ్ విభాగం అధికారులపై ఆగ్రహం
- మా మాటలను లెక్క చేయడం లేదంటూ అసహనం
- చేసే పనుల్లో నాణ్యత ఉండదు, స్వచ్ఛమైన మంచి నీళ్ళు ఇవ్వరు
- ఆక్రమణను అడ్డుకట్ట వేయలేకపోతున్నారు
- కౌన్సిల్‌లో అధికారులపై కార్పొరేటర్లు ప్రశ్నల వర్షం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మున్సిపల్ అధికారుల తీరుపై కార్పొరేటర్లు మండిపడ్డారు. వారి తీరును తీవ్ర స్థాయిలో తప్పుబట్టారు. శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో అధికారుల తీరుపై కార్పొరేటర్లు ప్రశ్నల వర్షం కురిపించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగిన ఒంగోలు కార్పొరేషన్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో కౌన్సిలర్లు అందరూ ఆవేదన వ్యక్త పరిచారు. సమావేశం ప్రారంభంలోనే వైసిపి కౌన్సిలర్ చింతపల్లిగోపీ మాట్లాడుతూ రాజీవ్‌నగర్‌లో ఆక్రమణల తొలగింపు, రామ్‌నగర్‌లో కచ్చా కాలువల్లో కనీసం గార్బేజ్ తొలగింపు చేపట్టకపోవడాన్ని నిలదీశారు. ఆక్రమణల నివారణ కోసం ప్రభుత్వం ఓ సిట్ వేసిందని, అయితే ఆసిట్ ఫలితాలు ఏమిటో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. మేయర్ గంగాడ సుజాత

మిగతా 3లో

# విద్యా రంగానికి పెద్దపీట

**నాలుగో విడత 'జగనన్న విద్యా దీవెన' నిధులు విడుదల చేసిన సీఎం జగన్**

**లబ్ధిదారులకు బ్యాంకు చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేద కుటుంబాలలోని పిల్లలు కూడా పెద్ద చదువులు చదివేలా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. 'జగనన్న విద్యా దీవెన' పథకంలో భాగంగా అర్హులైన విద్యార్థులు, తల్లుల జాయింట్

మిగతా 3లో



## అమలు చేయని పథకాలు ఇస్తున్నట్లు ప్రచారం చేయటం సిగ్గుచేటు

- 18వ రోజుకు చేరిన అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సమ్మె



నగరం, మేజర్ న్యూస్ : అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు ప్రభుత్వం అమలు చేయని పథకాలు కూడా ఇస్తున్నామని, జీతాలు పెంచకుండా పెంచినట్లు ప్రచారం నిర్వహించటం ఏమిటని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రత్నకుమారి ప్రశ్నించారు. శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక మండలంలో చేస్తున్న సమ్మె 18వ రోజుకు చేరింది. రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ ఇలాంటి దుష్ప్రచారాన్ని వ్యతిరేకిస్తూ తాము రిలే నిరాహార దీక్ష చేస్తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యల పరిష్కారానికి చర్చలు జరపాలని వారు కోరారు. సమ్మెలో అంగన్‌వాడీ కార్యకర్తలు రాజ్యలక్ష్మి, శివనాగులు, మంగాదేవి, నళిని, సునీత ఇతర వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన చట్టం రద్దు చేయాలి



రేపల్లె మేజర్‌న్యూస్:రాష్ట్రంలో రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 22ను తక్షణమే రద్దు చేయాలని మాజీ కేంద్రమంత్రి జెడి శీలం డిమాండ్ చేశారు శుక్రవారం రేపల్లె పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా శీలం మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీలు పారిశుద్ధ్య కార్మికులు చివరకు న్యాయవాదులు కూడా తమ కోర్కెలను పరిష్కరించాలని ధర్నాలకు దిగటం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అన్నారు అధికారం కోసం అనేక హామీలను ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత వాటిని విస్మరించారని ఆయన ఆరోపించారు ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంట అంజిబాబు , రేపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏపీ స్టేట్ జనరల్ సెక్రెటరీ కేసన రామకోటేశ్వం రావు, రేపల్లె కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు స్వామి నారాయణమూర్తి, న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా క్రీడలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రతో క్రీడాకారుల్లో ఉత్తేజం నింపేందుకు గ్రామస్థాయిలో నైపుణ్యాన్ని వెలిగి తీసేందుకు దోహదపడుతుందని సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మొదలుపెట్టారని గ్రామస్థాయిలో ఉండే క్రీడాకారులకు ఇది మంచి ఉపయోగకరమని వారిలోని నైపుణ్యాన్ని వెలిగి తీసేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామా మండల నియోజకవర్గ రాష్ట్రస్థాయిలకు ఎదుగుతారని వీటి ద్వారా ఉత్తమ పురస్కారాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మలాంటి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: అమ్మల తరువాత అమ్మలాంటి అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం అంగన్వాడీల పట్ల పాలకులు తప్పుడు ప్రచారాలకు పూనుకోవడం దుర్మార్గమని ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం జాతీయ కార్యదర్శి ఎస్. హనుమంతరెడ్డి అన్నారు. స్థానిక తాలూకా కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి)సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 18వ రోజుకు చేరింది. శుక్రవారం హనుమంతరెడ్డి సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీ భావం తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆదు కోవాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వారి జీవితాలతో ఆటలాడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సలహాలు ఇవ్వని సలహాదారులకు నెలకు రూ. 3 లక్షలకు పైగా జీతాలు ఇస్తున్న ప్రభుత్వం శ్రమ పడుతున్న అంగన్వాడీలకు పెరుగుతున్న నిత్యవ సర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వడానికి ఇది సమయం కాదని చెప్పడం సిగ్గుచేటని ఆయన అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన సమస్యలను సానుకూలంగా అర్ధం చేసు కుని పరిష్కరించాలని హనుమంతరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**గోమాతకు వినతిపత్రం**

మాట తప్పను మడమతిప్పను అంటూ అంగన్వాడీలకు జగన్నన ఇచ్చిన హామీలను అమలు చేసేలా చూడు అంటూ వినూత్న రీతిలో గోమాతకు వినతిపత్రం సమర్పించారు.

**కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ జె.డి. శీలం సంఘీభావం**

కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజి ఎంపి జెడి శీలం కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలబృందంతో కలసి సమ్మె శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. అంగన్వాడీల నాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంట అంజిబాబు , రేపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏపీ స్టేట్ జనరల్ సెక్రెటరీ కేసన రామకోటేశ్వరరావు, రేపల్లె కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు స్వామి నారాయణ మూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ సైనికుల సంఘం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: కతార్ దేశంలో నిర్బందించబడి మరణశిక్ష విధించబడిన భారత దేశ మాజీ సైనికుల మరణశిక్షను రద్దు చేపించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు బాపట్ల జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు.భారతీయ నావికాదళం నుండి ఉద్యోగ విరమణ అనంతరం, ఆల్ దాహ్రా గ్లోబల్ టెక్నాలజీస్ అనే కతార్ దేశపు కంపెనీ లో ప్రైవేట్ ఉద్యోగం చేసుకోవటానికి కతార్ దేశం వెళ్ళిన ఎనిమిది మంది భారతీయ మాజీ సైనికులను కతార్ దేశం నిర్బంధించి అమానుషంగా గూఢచర్యం నెపంతో విధించిన మరణ శిక్ష ను రద్దు చేసే విధంగా మన కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం శుభసూచకమని పరాయి దేశం నిర్బంధించిన మన దేశపు మాజీ సైనికులను కాపాడటానికి భారతదేశం లోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ వలనే, కతార్ దేశం దిగి వచ్చి మాజీ సైనికుల మరణ శిక్షను రద్దు చేశారని ఆయన అన్నారు.కతార్ దేశం లో నిర్బందించబడిన మాజీ సైనికుల మరణ శిక్ష ను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి మాజీ సైనికులు అందరి తరపున ధన్యవాదాలు తెలియ జేశారు. కేవలం మరణ శిక్షను రద్దు చేపించటమే కాకుండా ఎనిమిది మంది మాజీ సైనికులను త్వరగా స్వదేశానికి తిరిగి వీలైనంత త్వరగా తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మాజీ సైనికులు సుంకర శేషగిరి రావు, డి వెంకటేశ్వర్లు, కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండండి: తాంద్ర సాంబశివరావు



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: మాజీ సైనికులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది కనుక ఫేక్ కాల్స్ కి స్పందించి ఎవరికి డబ్బు ఇచ్చి మోస పోవద్దు అని హెచ్చరించారు బాపట్ల జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ సైనికులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి డిఫెన్స్ కాలనీలు ఏర్పాటు చేయటం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికుల వివరాలతో లిస్ట్ లు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీస్ ల ద్వారా మరియు రాజ్య సైనిక్ బోర్డ్ ద్వారా ప్రభుత్వానికి పంపించబడినవి అని, అయితే ఈ మధ్య కొంత మంది మోసగాళ్ళు రాష్ట్రం లో ఉన్న కొంత మంది అమాయకపు మాజీ సైనికులకు ఫోన్ లు చేసి కొంత డబ్బు చెల్లిస్తే ఇళ్ళ స్థలాల కోసం మీ మీ పేర్లు నమోదు చేస్తాము అని మోసపూరిత వాగ్దానాలతో ఫోన్ లు చేస్తున్నారు కనుక మాజీ సైనికులు ఎవ్వరూ కూడా ఇళ్ళ స్థలాల విషయమై ఎవ్వరికీ డబ్బులు ఇవ్వ వద్దు అని బాపట్ల జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు తెలియ జేశారు. మన సైనిక అధికారులు పంపిన వివరాల లిస్ట్ కేవలం ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రభుత్వ అధికారుల పరిశీలనలో మాత్రమే ఉన్నదని ఎంపీటీసీ తాంద్ర తెలియ జేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున గ్రీన్ సిగ్నల్ వస్తె ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు భూమిని కొనుగోలు చేయవలసి ఉంటుంది కనుక జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారులు చెప్పే వరకు ఎవ్వరికీ డబ్బు చెల్లించి మోసపోవద్దు అని తెలియ జేశారు. బాపట్ల జిల్లా లోని మాజీ సైనికులకు కూడా డబ్బు చెల్లిస్తే ఇళ్ళ స్థలాల కోసం నమోదు చేస్తాం అని ఫేక్ ఫోన్ కాల్స్ రావటం భాదాకరం అని తెలియ జేశారు. మాజీ సైనికులు, కుటుంబ సభ్యులు మరియు వార్ విడోస్ అందరూ కూడా ఈ వషయం పై అప్రమత్తంగా ఉండాలి అని కోరారు.

## వైఎస్ఆర్సిపి పతనం సిపిఐ పార్టీ పంతం: తన్నీరు సింగరకొండ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఎ ఐ టి యు సి, సి ఐ టి యు, ఐ ఎఫ్ టి యు 3 యూనియన్ల రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో 18 రోజుల నుండి నిర్వహిస్తున్న సమ్మెకు సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య లు బాపట్ల జిల్లా హెడ్ కోటర్ లో జరుగుతున్న అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ దీక్ష శిబిరం దగ్గరకు వెళ్లి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ 27వ తేదీన రాష్ట్రంలో ఉన్న10 వామపక్ష పార్టీలు కలిసి సీఎం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అంగన్వాడీల సమస్యను సానుకూలంగా పరిష్కారం పూర్తి చేయాలని లేఖను రాయటం జరిగిందని తెలియజేశారు. జనవరి ఒకటి నుండి వేరే డిపార్ట్మెంట్ సహకారంతో అంగన్వాడి సెంటర్లను తెరిచి ప్రస్తుతము ఉన్న అంగన్వాడీలకు అన్యాయం చేస్తే ఊరుకోమని చెప్పి సిపిఐ బాపట్ల జిల్లా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఉడతొపులకు, తటాకు చప్పుడలకు ఆదరము బెదరము అని గత ప్రభుత్వాల మెడలొంచి 100, 250 ఉన్న జీతాలను 11500 రూపాయలను పోరాటాల ద్వారానే సాధించుకున్నామని మావి గొంతెమ్మ కోరికలు కాదని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీరు మీరు పాదయాత్రలో ఇచ్చిన హామీలు లనే నెరవేర్చాలని, నెరవేర్చలేని పక్షంలో 2024లో ఇంటికి సాగనంపుతామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాలు అన్నిటికీ సిపిఐ బాపట్ల జిల్లా సమితి సంపూర్ణ మద్దతును, హామీలన్నీ నెరవేర్చేదాక ప్రత్యక్షంగా పరోక్షంగా పోరాటంలో అగ్రభాగాన ఉంటామని తెలియజేశారు. అంగన్వాడి సమస్యలు పరిష్కరించకపోతే జగన్మోహన్ రెడ్డి పతనం సిపిఐ పార్టీ పంతం అని తెలియజేశారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతం చేయండి

- రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి పిడతల రమేష్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నమస్తే పల్నాడు శుక్రవారం భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశ ప్రజలకు తెలియజేయడం కోసం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర దేశ వ్యాప్త కార్యక్రమాల్లో భాగంగా గిద్దలూరు మండలంలో ఈనెల నుండి 9.01. 2024 వరకు విజయవంతంగా నిర్వహించగలరని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు గిద్దలూరు మండల అభివృద్ధి అధికారిని కలిసి విన్న వించుకోవడం జరిగింది.గిద్దలూరు రూం^ల్ అధ్యక్షుడు కాకనూరి తిరుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యద ^ర్శి పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టమల్ల పుల్ల య్య, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్య దర్శి దూదేకుల బాదుల్లా, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి నున్న వీర చక్రం పాల్గొన్నారు.

## నేడు పడి పూజ



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో శ్రీనిదానం పాటి శ్రీ లక్ష్మి అమ్మవారి భజన, పడి పూజ కార్యక్రమం ను ఎర్పాటు చేసినట్లు పట్టణ వై.సి.పి అధ్యక్షులు కట్టేకోట హరీష్ తెలిపారు. బ్రహ్మం గారి గుడి దగ్గర శనివారం రాత్రి 7గంటలకు భజన కార్యక్రమం ఎర్పాటు చేసినట్లు హరీష్ తెలిపారు. సర్వ మాలధారణ చేసిన స్వాములు భజనకు రావాలని కోరారు స్వాములకు బిక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వాములు, భక్తులు పూజ కార్యక్రమంకు హాజరై అమ్మవారి తీర్ధ ప్రసాదలను తీసుకో వాలని ఆయన కోరారు.








# కార్పొరేటర్లు గరంగరం

**మొదటి పేజీ తరువాయి** మాట్లాడుతూ కౌన్సిలర్లు ప్రజాపనులు మాత్రమే ప్రస్తావిసు న్నారన్న విషయాన్ని అధికారులు గుర్తించి తగిన విధంగా వెంటనే స్పందించాలని సూచించారు. ఈ సమయంలో టిడిపి కౌన్సిలర్ రమణయ్య అందుకుని మేయర్ తనకు లేని అధికారాలను ఆపాదించుకుని పనులపై ర్యాటిఫికేషన్ ఎలా ప్రతిపాదిస్తారని ప్రశ్నించారు. మూడు నెలల కొకసారి సమావేశాలు పెట్టే బదులు, నెలానెలా సమావేశాలు పెడితే నష్టం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై డిప్యూటీ మేయర్ మాధవరావు కూడా స్పందిస్తూ ప్రతినెలా సమావేశాలు పెట్టాలని మేయర్‌ను కోరారు. ఎంత అత్యవసర పనుల యినా చర్యలు తీసుకున్నాక ర్యాటిఫికేషన్ ఇవ్వడం సరైన పద్ధతికాదని రమణయ్య పేర్కొ న్నారు. కౌన్సిలర్ బేతంశెట్టి శ్కైలజ మాట్లాడుతూ తన వార్డులో ఎన్‌క్యాబ్ వర్కులకు జనరల్ ఫండ్ నిధులను సర్దుబాటు చేయడం పై ఆక్షేపించారు. తాను ప్రతిపాదించిన జనరల్ ఫండ్ వర్కును చేయడానికి ఇష్టపడని కాంట్రాక్టరుకు అధికరేటు కు టెండర్ వేసినా పనులు ఎలా కేటాయి స్తారంటూ ప్రశ్నించారు. అయితే ఈచర్చలో కల్పించుకున్న కమీషనర్ వెంకటేశ్వరరావు జనరల్ పండ్‌తో చేపట్టిన పనిని కూడా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించాల్సిందిగా ఎంఇని కోరారు. అజెండాలోని 7వ అంశమైన గొర్రెపాటి త్రిషికా స్థలం కార్పొరేషన్ రోడ్డుకు వాడుతున్న కారణంగా భూసేకరణ కింద నష్టపరిహారం చెల్లించేందుకు కౌన్సిల్‌లో ప్రతిపాదించడాన్ని వైసిపి సభ్యుడు చింతపల్లి గోపీ వ్యతిరేకించగా, టిడిపి సభ్యులు కూడా ఈఅంశంలో తమ వ్యతిరేకతను తెలియచేశారు. అయితే డిప్యూటీ మేయర్ 1 వేమూరి సూర్య నారాయణ స్థలం తీసుకున్న కారణంగా డబ్బు చెల్లించడంలో తప్పులేదంటూ పేర్కొ న్నారు. దీనితో ఈఅంశం కూడా ఆమోదం పొందింది. అనంతరం మంచినీటి సరఫరా అంశాన్ని కౌన్సిలర్ నాగరాజు లేవనెత్తారు. మంచినీటి సరఫరా లోపభూయిష్టంగా ఉందని చాలా ఇళ్ళకు నీళ్ళు రావడం లేదని ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు.

**టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరు అధ్వానం...**
**జనసేన పార్టీ కార్పొరేటర్ మలగా రమేష్ ఆగ్రహం**

టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరు అధ్వాన్నంగా ఉందని, తమ డివిజన్లో అనేక అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని, రోడ్లు, కాల్వలు అక్రమణ లకు గురవుతున్నా అవిభాగం అధికారులు పట్టిం చుకోవడం లేదని జనసేన పార్టీ కార్పొరేటర్ మలగా రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన డివిజన్లో ఒకచోట డ్రెయినేజీ ఆక్రమించి నిర్మాణాలు చేశారని, అందువల్ల డ్రెయినేజీలో మురుగు పారక ప్రజలు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. ఈవిషయం పలుమార్లు అధికారుల దృష్టికి తీ సుకు వచ్చినా పట్టించుకోలేదన్నారు. సచివాలయ సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదని అనే కసార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా వారిమీద ఎలాంటి చర్యలు లేవన్నారు. తన డివిజన్ లో గ్రీన్ బెల్ట్ అక్రమణలు ఎప్పటికి తొలగిస్తారో అర్థం కావడం లేదని కార్పొరేటర్ చింతపల్లి గోపి ప్రశ్నించారు. డివిజన్లోని పలుచోట్ల కాల్వలు ఆక్రమణలకు గురైతే వాటిని తొలగించకుండా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని, ఆక్రమణలు అడ్డుగా ఉన్నాయని కాల్వల్లో పూడికతీత పనులు కూడా నిలిపివేశారని, దీన్ని చూసి జనం ఈసడించుకునే పరిస్థితి ఉందని ఆయన ఆ వేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్య వెంటనే పరిష్కరించాలని మేయర్ గంగాడ సుజాత సిబ్బందిని ఆదేశించారు. ఒకరిద్దరి కోసం మొత్తం ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదని ఆమె సూచించారు.

## గిద్దలూరు నుంచి పోటీకి బాలినేని..

**మొదటి పేజీ తరువాయి** ప్రశ్నగా మారింది. ఇదే తరుణంలో మాగుంట వ్యవహారాన్ని బాలినేని శ్రీనివాసరెడ్డి అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి మంతనాలు సాగించినా అధిష్టానం తీరులో మార్పు రాలేదు. దీంతో శుక్రవారం రీజనల్ కోఆర్డీనేటర్ విజయసాయిరెడ్డితో జరిగిన మంతనాలు అసంపూర్తిగానే మిగిలాయి. మాగుంట ఒంగోలు ఎంపిగా లేకుంటే తాను ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనని బాలినేని అధిష్టానం వద్ద స్పష్టం చేసినట్లుగా సమాచారం. దీంతో అధిష్టానం బాలినేనిని గిద్దలూరు నుంచి పోటీ చేయాలని సూచించడం జరిగింది. అధిష్టానం తీరుపై బాలినేని అసంతృప్తితోనే తాడేపల్లి నుంచి హైదరాబాద్ వెళ్లిపోయారు.

**తాత్కాలికంగా బ్రేక్...**

ప్రకాశం జిల్లాలో వైకాపా అభ్యర్థుల జాబితాను కొలిక్కి తీసుకువచ్చే ప్రక్రియకు వైకాపా అధిష్టానం తాత్కాలిక బ్రేక్ వేసింది. ఇప్పటికే ఎస్ఎన్‌పాడు, కొండపి, దర్శి కొలిక్కివచ్చినా మిగిలిన నియోజకవర్గాలపై స్పష్టత లేకపోవడంతో పాటు ప్రధానంగా బాలినేని, వై.వి.సుబ్బారెడ్డి మధ్య అంతర్గత పోరు, మాగుంటకు అవకాశం లేకపోడం వంటి వ్యవహారాలు మిగిలిన స్థానాల ఎంపికపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తున్నాయి. దీంతో నూతన సంవత్సరంలో వీటి గురించి నిర్ణయం తీసుకోవాలని భావించ డంతో ఇప్పుడు మరలా ఒంగోలు, కనిగిరి, మార్కాపురం, యర్రగొండ పాలెం అసెంబ్లీ అభ్యర్థుల పరిస్థితి డోలాయమానంగా మారింది. అయితే రాబోయే రోజుల్లో ప్రకాశం వైకాపాలో భారీగానే మార్పులు చేయాలని భావిస్తున్న అంతర్గతం వర్గపోరు తారాస్థాయిలో జరుగుతుంది.

## విద్యా రంగానికి పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి** ఖాతాలలో నాలుగో విడత నిధులు జమ చేస్తున్న సందర్భంగా శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్న రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి అనుబంధంగా ప్రకాశం భవనంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమం లో కలెక్టరుతో పాటు జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొ న్నారు. అనంతరం లబ్ధిదారులకు వారు బ్యాంకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విడతలో జిల్లాలోని 41,868 మంది విద్యార్థులు, 38,280 మంది తల్లులకు రూ.30,92, 72,774ల ప్రయోజనం కలుగుతున్నట్లు చెప్పారు. లబ్ధిదారులైన విద్యార్థులలో 13,624 మంది ఎస్.సి.లు, 1,028 మంది ఎస్.టి.లు, 12,584 మంది బి.సి.లు, 9890 మంది ఈ.బి.సి.లు, 2,431 మంది ముస్లిం మైనార్టీలు, 2266 మంది కాపులు, 45 మంది క్రిష్టియన్ మైనార్టీలు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ నాలుగు విడతలలో కలిపి రూ.138,50,59,495లను ఈ పథకం క్రింద ప్రభుత్వం అందించినట్లు చెప్పారు. ఉన్నత చదువులకు పేదరికం అడ్డుకాకుడదన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం విద్యాదీవెన పథకం క్రింద ఈ ఆర్థిక సహాయం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యావంతులుగా, సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు ఆయన సూచిం చారు. జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. పాఠశాలలను అభివృద్ధి చేయడంతోపాటు జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన వంటి పథకాలను అమలు చేస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్.సి. కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట రవిబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, జిల్లా బి.సి.సంక్షేమ అధికారి అంజల, దివ్యాంగుల సంక్షేమ అధికారి అర్చన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సాహం కోసం ఆడుదాం ఆంధ్ర

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారు లను గుర్తించి వారిలో ప్రతిభను వెనక్కి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని మోటుమాల గ్రామ సర్పంచ్ కోడూరి గోపి అన్నారు. శుక్రవారం మోటుమాల, గుండమాల గ్రామ పరిధిలో ఆడదాం ఆంధ్ర క్రీడలను సర్పంచ్ కోడూరి గోపి, గుండమాల సర్పంచ్ కారని జయరావులు ప్రారంభించారు. రెండు గ్రామాల పరిధిలో క్రికెట్ ఆడించారు.విజేతలను మండలస్థాయిలో ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ కోడూరి వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర రెడ్డి, లావణ్య, సచివాలయం సిబ్బంది, కొత్తపట్నం ఫిజికల్ డైరెక్టర్ సాయి కిషోర్, పిఇటిలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యకరం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ వారి పకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిని వెలుగు ఆఫీస్ నందు నిర్వహించిన మండల కార్యనిర్వాహక సభ్యుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పకృతి వ్యవసాయము గురి ంచి వివరించారు. కొత్తపట్నం గ్రామంలోని కొత్తపట్నం -6 గ్రామ సంఘంలో పట్టపు సురేష్, పట్టపు ప్రవీణ్ కుమార్ సాగు చేస్తున్న పకృతి వ్యవసాయ వరి పొలం నీ మండల సమాఖ్య ప్రతి నిధులు సందర్శించడం జరిగింది. అక్కడ వారు పకృతి వ్యవసాయము చేస్తున్న విధానం చూడడం జరిగింది. ఏ.పి.యం. రజియా సుల్తానా బేగం, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నర సింహులు, కొట్టం వెలుగు సిబ్బంది, వి.వో.ఏ.లు హాజరు కావడం జరిగింది.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించలేకపోవడం సిగ్గుచేటు

### – మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించలేక పోవటం సిగ్గుచేటని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె ఖాదర్ వలి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసీ కేశవరావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ పట్టణంలో మున్సిపల్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని, అప్కాస్ నుంచి మినహాయించాలని కోరారు.మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు అవసరమని పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికుల పట్ల వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చార్లెస్, వి మార్క్, గరటయ్య, దస్తగిరి, రమణమ్మ,ఈశ్వరమ్మ, దానియేలు, సిఐటియు నాయకులు ఎస్.కె బషీర, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర పాల్గొన్నారు.

## హామీల అమలులో సీఎం జగన్ ఫెయిల్

**మొదటి పేజీ తరువాయి** రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాలవారీగా వై.ఎస్. జగన్ ఇచ్చిన హామీలు.. వాటి అమలు తీరును పుస్తకంలో సమగ్రంగా పొందుపరిచామన్నారు. 99.5శాతం హామీల్ని అమలు చేసినట్లు జగన్, ఆయన సాక్షి మీడియా, వైకాపా నాయకులు పచ్చి అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. తెదేపా ప్రభుత్వం అయిదేళ్లలో రూ.7లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెడితే.. అందులో రూ.3లక్షల కోట్లు సంక్షేమానికే ఖర్చు చేసిందన్నారు. జగన్ మాత్రం రూ. పది లక్షల కోట్లు అప్పులు చేశారని, రూ.2లక్షల కోట్లు పేదల రక్తం పిండి వసూలు చేశారన్నారు. రూ.12లక్షల కోట్లు బటన్ నొక్కానని చెబుతున్నా.. లబ్దిదారులకు అందింది రూ.24లక్షల కోట్లే. మిగిలిన సొమ్ము ఎటు పోయిందో సీఎం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, . మైనారిటీల సంక్షేమం కోసం అమలు చేసిన 120 పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు. నాలుగేళ్ల 8 నెలల పాలనలో ఒక్క సాగునీటి ప్రాజెక్టునూ పూర్తి చేయలేదని,తెదేపా హయాంలో 72% పూర్తయిన పోలవరం పనులు.. ఈ ప్రభుత్వ హయంలో అడుగుముందుకు కదల్లేదన్నారు. తన దోపిడీని ఎదుటి వారికి అంటకట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ రెడ్డి నైజం అని తెలియజేశారు.

## హెలిప్యాడ్ స్థల పరిశీలన



కనిగిరి, మేజర్‌న్యూస్: తెదేపా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి బహి రంగ సభను మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జనవరి 5న కనిగిరిలో నిర్వహించను న్నారు. బహిరంగ సభ వేదిక, హెలిప్యాడ్‌కు సంభందించి కనిగిరి టీడీపి ఇంచార్జి, మాజీ ఎమ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, పార్లమెంట్ టీడీపి అధ్యక్షులు నూకసాని బాలాజీలు పామూరు, వెలిగండ్ల రహదారి మార్గంలో గల స్థలాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల శంఖారావం కనిగిరి నుంచే ప్రారంభించడం గొప్ప అవకాశం అన్నారు. పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి లక్ష మందితో సభ ఏర్పాటుకు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం టీడీపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, నంబుల కొండయ్య, షేక్ షరీఫ్, సురేంద్ర, అచ్చాల రవి, మూలే బ్రహ్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

### – 'ఎంప్లాయిస్ గ్రీవెన్స్'లో డిఆర్వో శ్రీలత



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత చెప్పారు. శుక్రవారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో 'ఎంప్లాయీస్ గ్రీవెన్స్' కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు ప్రతి నెలా ఎంప్లాయీస్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగుల సర్వీసు అంశాలలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తామని, పనిచేస్తున్న ప్రదేశంలో వారికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. ఉద్యోగులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. ఉద్యోగులు ఉత్తమ సేవలు అందించేలా నిబంధనల మేరకు వారికి కావాల్సిన ప్రతి అవసరాన్ని తీరుస్తామని డి.ఆర్.ఓ. స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎం. హెచ్.ఓ రాజ్యలక్ష్మి, మైనార్టీ కార్పొరేషన్ ఈ.డి. ధనలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, కలెక్టర్ కార్యాలయంలోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన కోరికలను పరిష్కరించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు మరియు సహాయకులు గత 18 రోజులుగా చేస్తున్న నిరవధిక నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భట్టిప్రోలు మండల పరిధిలోని అంగన్వాడి సెంటర్ల కార్యకర్తలు రెవెన్యూ కార్యాలయం సమీపంలో చేస్తున్న దీక్ష 18వ రోజు చేరింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు మోకాళ్లపై నిలబడి, చేతులతో నోరుమూసుకొని నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని, తెలంగాణ కంటే అదనంగా జీతాలు ఇవ్వాలని,పీఎఫ్ లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. డిసెంబర్ రెండవ తేదీ నుంచి ప్రభుత్వం అంగ న్వాడీ కేంద్రాలకు సెలవులు మంజూరు చేసింద ి ని,అయినప్పటికీ మా సమ్మె కొనసాగుతుందని వారు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన రసూల్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఖాజి షేక్ నాయబ్ రసూల్‌లో ఆధ్వర్యంలో శుక్రవారం రెండు వివాహాలను ఉచితంగా జరిపించి వధూవరులను ఆశీర్వదించి వివాహ పుస్తకములు ఉచితంగా పంపిణీ చేసి ముస్లిం సమాజానికి సేవలు అందిస్తున్నారు. ఇందుకు ముస్లిం జమయత్ వారు ఖాజీకి అభినందనలు తెలిపారు. అలాగే గిద్దలూరులో వివాహాలు ఎక్కడ జరిగిన ప్రభుత్వ ఖాజీ కార్యలయంకు వచ్చి ఉచిత వివాహాల కొరకు ధరఖాస్తు చేసుకున్న చో ప్రభుత్వ ఖాజి నాయబ్ రసూల్ వివాహం రోజున వచ్చి ఉచితంగా వివాహ పుస్తకములు ఇవ్వడం జరుగతుందని దీనికి జమాయత్ వారు సద్వినియోగం చేసుకోవాలి ప్రభుత్వ ఖాజి నాయబ్ రసూల్ తెలిపారు. వివాహ కార్యక్రమంలో పఠాన్ షుకుర్ ఖాన్, నబీ రాజా, ఖజా, మస్తాన్వలి, ఖాసిం, దస్తగిరి పాల్గొన్నారు.

## ఆరోగ్య కోసం చిరుధాన్యాల వినియోగం అవసరం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఈట్ రైట్ కార్యక్రమంలో గంగా ప్రతి ఒక్క మహిళ అత్యంత పోషక విలువలున్న చిరుధాన్యాల - సిరిధాన్యాలను, వారి దైనందిన జీవితంలో వాటిని వాడుకునేలా శ్రద్ధ తీసుకోవాలని, పోషక విలువల ఆహారం అందుతుందని మండల వ్యవసాయ అధికారి బి. ప్రసాదరావు తెలిపారు. మహిళలతో జరిగిన కార్య క్రమంలో మాట్లాడుతూ పిండి పదార్థం, శక్తి, పీచుపదార్థం, కాల్షియం, కాల్మియం, ఇనుము మొదలగా పోషక విలువలు కేవలం చిరుధాన్యాలలోనే అని ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపియం దేవరాజు, మహిళలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం బాటిల్స్ స్వాధీనం




టంగుటూరు, మేజర్ న్యూస్: మండ లంలోని వెస్ట్ పోతుల చెంచయ్య కాలనీలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న షేక్ కాతేషావలి వద్ద నుండి 19 బాటిల్స్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ కె ఖాదర్ భాష తెలిపారు. అక్రమంగా లిక్కర్ బాటిల్స్‌ను విక్రయిస్తున్న ఎస్.కె కాలేషావలిని అరెస్టు చేసి నట్లు ఎస్సై ఎస్‌కె ఖాదర్ భాషా తెలిపారు.

# వైసీపీకి గుడ్ బైయ్ ... పలువురు టీడీపీలోకి





పామూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ తెలుగుదేశం పార్టీలో చేరికల జోష్ నెలకొంది. తెలుగుదేశం పార్టీ పట్ల ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన 30 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. పట్టణానికి చెందిన కాంద్ర మల్లికార్జున ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అబ్దుల్ కలాం సెంటర్, ఇరువురు రోడ్, పేట ప్రాంతాలలోని ముస్లిం మహిళలు సయ్యద్ రజియా బేగం నాయకత్వంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసాపురం ఎంపిటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి మండల నాయకులు పువ్వాడి రామారావు, టిడిపి ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షేక్ గౌస్ బాషా, మాజీ ఎంపీటీసీ సభ్యులు యిర్రి కోటిరెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, షేక్ మస్తాన్, చిన్న హజరత్ తదతరులు పాల్గొన్నారు.

## మంత్రులు అబద్దాల ప్రచారం సిగ్గుచేటు: సీఐటీయూ



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌తో పాటు సహచర మంత్రులు అబద్దాలు చెపుతున్నారని అటువంటి ప్రచారాలు చేయటం వారికే సిగ్గు చేటు అని, అటువంటి ప్రచారాలు మానుకోవాలని అంగన్వాడీ నాయకురాలు కోరారు. 18వ రోజు అంగన్ వాడీల సమ్మె, శిబిరం వద్ద ఉదయం 10 గంటల నుంచి రిలే దీక్షలను యూనియన్ అధ్యక్షురాలు ఎ.తిరపతమ్మ పూలమాలలు వేసి ప్రారంభించారు. నాయకులు వెంకటం ి మణ, సుజాతా మాట్లాడుతూ వైసిపి మంత్రులు అంగన్ వాడీలపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 55 నెలలలో 1000 రూపాయలు పెంచిందని, మంత్రులు 4000 వేలు పెంచామని చెప్పడం సిగ్గుచేటని, ప్రభుత్వం పనులు చేయడానికి ఫోన్లు ఇచ్చి, నాశిరకం చీరల వలన కోట్లు రూపా యలు కుంబకోణం జరిగిందని, ఇవి అన్ని మాకు ఇచ్చినట్లుగా ప్రచారం చేయడం అంటే ప్రజలను మోసం చేయడమే అవుతుందని విమర్శిం చారు. ముఖ్యమంత్రికి కనువిప్పు కలగాలని అంగన్‌వాడీ సెంటర్స్ నుంచి ముఖ్యమంత్రి ఉత్తరం డిమాండ్స్‌లను పరిష్కరించా లని, మీ ప్రభుత్వ హయాంలో నిత్యావసర సరుకులు, కూరగాయలు, కరెంటు చార్జీలు, ఆయిల్ ధరలు, గ్యాస్ అన్ని రేట్లు 200 శాతం పైగా ఈ 55 నెలలలో పెంచారని వేతనాలు పెరగక అప్పులు పాలౌతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెకు సమాజ్ వాధి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు దరిశి శిభిరం వద్దకు వచ్చి మీ పోరాటానికి మా పార్టీ అండగా ఉంటు ందని , మీ పోరాటం జయప్రధం కావాలని మెండిగా ఉన్న వైసిపి మొ డలు వచ్చాలని అన్నారు. రైతు సంఘం ఉపాధ్యక్షులు పంటా ఏడుకొండలు మద్దత్తు ప్రకటించి ప్రసంగించారు. ఈ ప్రదర్శన సమ్మెలో యూనియన్ నాయకురాలు అంజమ్మ, సుబ్బమ్మ, అనిత, నాగజ్యోతి, విశ్వవాణి, ఎలిశమ్మ, మల్లేశ్వరి, పద్మావతి, సందు వెంకటేశ్వరరావు, ఉప్పు మోహనరావు, నారాయణ, నాగేశ్వర రావు, షేక్ బాషా పాల్గొన్నారు.

### దొనకొండ వాసికి
## డాక్టరేట్ ప్రదానం



దొనకొండ, మేజర్‌న్యూస్: దొనకొండకు చెందిన షేక్ ఖాదర్ భాషా కి కేఎల్ యూనివర్సిటీలో వ్యవసాయ పరిశోధన పై డాక్టరేట్ వచ్చినట్లు అవార్డు గ్రహీత షేక్ ఖాదర్ బాషా చెప్పారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ పార్థసారథి అసోం ి యేషన్ ప్రొఫెసర్ శ్రీకాంత్ పర్యవేక్షణలో రైతులు వ్యవసాయంలో నష్టాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మార్కెటింగ్ ఎలా చేయాలి, కరువు నుంచి ఎలా అధిగమించాలనీ పరిశోధనలు పూర్తి చేయడంతో ఈ గౌరవం దక్కిందన్నారు. కేఎల్ యూనివర్సిటీ మేనేజ్మెంట్ వారి చేతుల మీదుగామెడల్ ధ్రువీకరణ పత్రం తీసుకున్నట్లు తెలిపారు.

# బాపట్లలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తానని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ అన్నారు. బాపట్ల కలెక్టరేట్లోని స్పందన హాల్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా వారి ఆధ్వర్యములో జరిగిన ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి అర్చన అధ్యక్షత వహించారు.తొలుత జ్యోతి ప్రజ్వలన ప్రార్థనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని దివ్యాంగుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తానని వివరించారు. విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ కుమారి ముంతాజ్ పటాన్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు ఈ ఏడాది 1750 మూడు చక్రాల మోటార్ సైకిల్ లను దివ్యాంగులకు అందజేయనున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లా వైఎస్‌ఆర్సిపి వికలాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య, దివ్యాంగుల అసోసియేషన్ నాయకులు షేక్ కాలేశా, గోగన ఆదిశేషు, నటరాజ్ తదితరులు దివ్యాంగులు సమస్యలను సభకు వివరించారు అదేవిధంగా స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు వెంకన్న బాబు తదితరులు దివ్యాంగుల సంక్షేమానికి చేస్తున్న సేవా కార్యక్రమాలు వివరించారు. సభాధ్యక్షురాలు శ్రీమతి జి అర్చన మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలను వివరించారు. డిసెంబర్ 3వ తేదీన ప్రపంచ దివ్యాంగులదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈ రోజు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి వి జె రామారావు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారిణితో పాటు పలువురు అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు. అనంతరం ఉపకరణముల పంపిణీ కార్యక్రమం సభానంతరం 10మందికి ట్రై సైకిళ్లు, 5గురికి వీల్ చైర్స్, మరో 10మందికి చంక కర్రలును జాయింట్ కలెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యములో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.



# అంగన్వాడీలకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమ్మె 18వ రోజుకు చేరుకోవడంతో వెలిగండ్ల మండలంలో సమ్మెలో పాల్గొన్న హనుమంతుని పాడు అంగన్వాడీలకు శుక్రవారం పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ 2019 ఎన్నికల సందర్భంగా జగన్ ఇచ్చిన హామీలైన అధికారులకు వచ్చిన ఆరు మాసాలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయడం వంటి హామీలను ఐదు సంవత్సరాలు పూర్తికా వస్తున్నా అమలు చేయకుండా స్మార్ట్ మీటర్ల పేరుతో అదానికి డబ్బు దోచిపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. 20వేల కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ఈ డబ్బుతో అంగన్వాడీలు ఇతర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించవచ్చని పిసిసి సభ్యులు వెంకటేశ్వర రెడ్డి అన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని అనుమతించవద్దని దానిని ప్రతిఘటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు విద్యుత్ కంపెనీలకు 20,000 కోట్లు దోచిపెట్టడం మానేస్తే అంగన్వాడీలు, ఆశాలు, మున్సిపల్ కార్మికులు, సర్వశిక్ష అభియాన్ ఇతర కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులరైజేషన్ చేయవచ్చని చెప్పారు. వాలంటీర్లు సమ్మెలోకి వస్తున్నారని అందరూ జగన్మోహన్ రెడ్డిపై ఆగ్రహంతో వీధుల్లోకి వస్తుంటే ఇప్పటికీ కళ్ళు తెరవడం లేదన్నారు బేషజాలకు పోకుండా అంగన్వాడీలతో సహా అందరితో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బైజుస్ దివాలా తీసింది అని ఇలాంటి కంపెనీలకు ప్రభుత్వం డబ్బులు దోచిపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, సంగటి మల్లికార్జున రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## మనోహర్, నాగబాబుని కలసిన గరికపాటి




దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో జనవరి 6నుండి 9వరకు జాతీయ స్థాయిలో దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఎడ్ల బల ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా జనసేన, టిడిపి నాయకులు ఈ కార్యక్రమం నకు రావాలని వెంకట్ ఆహ్వానిస్తున్నారు. జనసేన పి.ఎ.సి. చైర్మన్ నాదెండ్ల మనోహర్, పార్టీ జనరల్ సెక్రటరీ కొణిదల నాగేంద్ర బాబును ఆహ్వానించారు. ఇరువురి చేతులు మీదుగా ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరణ చేయించారు. నియోజకవర్గం గురుంచి చర్చించి పలు సలహాలు, సూచనలు చేసారని వెంకట్ తెలిపారు. ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాలకు చెందిన పలువురు టిడిపి, జనసేన నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొంటారని వెంకట్ తెలిపారు.

## భూ హక్కు చట్టం వలన ప్రజలకు నష్టం



దర్శి, మేజర్‌న్యూస్: భూ హక్కులు చట్టం వలన రాబోయే రోజులలో ప్రజలు తమ కోల్పోయే ప్రమాదం ఉందని న్యాయ వాదులు అన్నారు. దర్శిలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ చట్టానికి వ్యతిరేకంగా న్యాయ వాదులు నిరసన తెలిపారు. ఈ చట్టం వలన ప్రజలు తమ భూములు ను కోల్పోతారని ఇటువంటి చట్టాన్ని ప్రభుత్వం వెనుకకు తీసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు పరిటాల సురేష్, గడ్డి శ్రీనివాసులు, చెన్నకేశవ వులు, పట్టాభి రామిరెడ్డి, రవి, మనోరమ్మ, వెంకటేశ్వర్లు, శ్రీను, దుర్గా రావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సైకో ప్రభుత్వంపై పోరాడండి



పామూరు, మేజర్‌న్యూస్: సైకో ప్రభుత్వంపై తిరగబ డాల్సిన సమయం ఆసన్నమైందని టిడిపి యువ నాయ కులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసి ంహారావు అన్నారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శుక్రవారం గోపాలపురం గ్రామంలోని బూత్ నెంబర్ 272 ఎస్సీ కాలనీలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిం చారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె సీమలు మొదలుకుని పట్టణాలు అభివృద్ధి జరగాలంటే నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడమొక్కటే మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ ఇంచార్జ్ అబ్బారెడ్డి రాజా, పట్టణ టిడిపి ఫోర్మెన్ కమిటీ సభ్యులు యిర్రి కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, మండ్ల రమణయ్య, జనసేన నాయకులు డేగ నారాయణ, అరేతోటి మధు, యడవల్లి తిరుపాలు, యడవల్లి సునీల్ పాల్గొన్నారు.

## జనవరి 4 నుండి మెగా క్రికెట్ టోర్నమెంట్

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లపాలెంలో జన వరి 4నుండి మెగా టోర్నమెంట్ జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి 35 వేలు, రెండొవ బహుమతి 25వేలు, మూడోవ ప్రైజ్ 15వేలు రూపాయలు అందచేస్తా మని తెలిపారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌కి రూ.2116లు అందచేయనున్నట్లు తెలిపారు. క్రీడలలో పాల్గొనే టీంలు రూ.600లు ఎంట్రీ ఫీజు చెల్లించాలని కోరారు.

# రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ సేవలు చాలా అవసరం



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రరాష్ట్ర అభి వృద్ధి కాగ్రెస్ పార్టీ ఆశయమని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ జేడీ శీలం వ్యాఖ్య నించారు. శుక్రవారం పట్టణంలో ఏర్పా టు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తొలుత భారత మాజీ ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి, రాజీవ్ గాంధీ విగ్రహానికి, మాజీ ముఖ్య మంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించి పట్టణంలో నిరవధిక దీక్షలు చేస్తున్న లాయర్లకు, అంగన్వాడీలకు సంఘీ భావం తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ రాష్ట్ర విభజన తరువాత అధికారం లోకి వచ్చిన ప్రాంతీయ పార్టీ లు 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని సర్వనా శనం చేశాయని ఆరోపించారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వాన్ని ఎదిరిం చలేక ప్రాంతీయ పార్టీల నాయకులు తలలు వంచి మోదీ జపం చేశారని విమర్శిం చారు. ఆంధ్రులకు అన్యాయం జరగ కూడదని ఆనాడు సోనియాగాంధీ పలు అంశాలతో చట్టం రూపొందించా రని చెప్పారు. విభజన చట్టంలోని హామీల ను అమలు చేస్తామని ప్రత్యేక హెూదా సాధిస్తామని అధికారం చేపట్టిన ప్రాంతీ య పార్టీల నాయకులు కేంద్రం వద్ద మెడలు వంచారని ఆరోపించారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ నాయ కత్వంలో ఇండియా కూటమి బలో పేతం అవుతుందని చెప్పారు. అందుకు నిదర్శనం తెలంగాణ ఎన్నికల ఫలితా లని గుర్తు చేశారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో సమావేశం నిర్వహిస్తూ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సా హాన్ని నింపుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కేసన రామకోటేశ్వరరావు మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే విభజన చట్టంలోని అన్ని హామీలను అమలు చేస్తామని తెలిపారు. ప్రత్యేక హెూదా, పోలవరం నిర్మాణం, విశాఖ ఉక్కును పరిరక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆంధ్రలో ప్రజా రంజక పాలన చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పార్టీ అధిష్టానం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కొరకు ఏడు అంశాలతో కూడిన ప్రణాళికలను సిద్ధం చేసినట్లు చెప్పారు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి గెలిపించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంట అం జిబాబు , రేపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏపీ స్టేట్ జనరల్ సెక్రెటరీ కేసన రామకోటేశ్వర రావు, రేపల్లె కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు స్వామి నారాయణమూర్తి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దారుణమైన పరిస్థితులులో కాంట్రాక్టు ఉద్యోగులు: కేసన



బాపట్ల,మేజర్‌న్యూస్: పెరుగుతున్న ధరలకు తగిన విధంగా జీతభత్యాలను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు ఎంప్లాయిస్ ను పర్మినెంట్ చేస్తానని పాదయాత్ర జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామిను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వారికి హెచ్‌ఆర్‌పి నిబంధన ప్రకారం అన్ని హక్కులను కల్పించాలని కోరారు. జీవో నెంబర్ 65 ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఎదుర్కొంటున్న సమస్యలను మరో రెండు రోజుల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసి వివరిస్తానని ఆయన ప్రకటించారు. వారు చేస్తున్న సమ్మెకు తమ బీసీ సంక్షేమ సంఘం మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, ఉపాధ్యక్షులు జొన్నాదులు వెంకటేశ్వరరావు, జిల్లా న్యాయ సలహాదారుడు అంగలకుదురు నటరాజన్, కార్యదర్శి మారం రవికుమార్, పట్టణ యువజన అధ్యక్షుడు ఉప్పలదిన్నె గోపినాథ్, నాయకులు పరిశా రమేష్ గౌడ్, నాయకులు మారం భాను తదితరులు పాల్గొన్నారు.

## 18వ రోజు అంగన్వాడీల సమ్మె బాట



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడి సమస్యల మీద సమ్మెబాట 18వ రోజుకు చేరుకున్నదని వెలిగండ్ల అంగన్వాడి ప్రాజెక్టు వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎక్కంటి రాధమ్మ అన్నారు. శుక్రవారం వెలిగండ్ల ప్రాజెక్టు కార్యాలయం నందు రిలే నిరాహార దీక్షలకు కూర్చోవడం జరిగినది. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పిల్లి వెంకటేష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ అంగన్వాడీలను పోరుబాట పట్టించటం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని, చెప్పిన మాటలు చేయకుండా గాలికి వదిలేసా రని,దానిలో భాగంగానే సమ్మెలోకి దిగాల్సి వచ్చిందని వార న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అంగన్వాడి సమ స్యలు మేనిఫెస్ట పెడతామని అధినాయకత్వం చెప్పిందని ఆ విషయం మీకు చెప్పటానికి మీ దగ్గరికి వచ్చా ను అని వారన్నారు. మరలాకాంగ్రెస్ పార్టీ పునరావతం అయ్యేదానికి మీరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. యూనియన్ అధ్య క్షురాలు ఎక్కంటి రాధమ్మ మాట్లాడుతూ సమ్మె ఎన్నిరోజు లు కొనసాగించినా మా సమస్యలు తీరేదాకా సమ్మె బాట వదలమని ఎంత పోరుకు అయిన సిద్ధమని వారన్నారు. జనవరి మూడున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు అన్నారు. రిలే నిరాహార దీక్షలో యూనియన్ అధ్యక్షురాలు ఎక్కంటి రాధమ్మ, సుధారాణి ,పద్మ, సౌజన్య, నాగలక్ష్మి, ఆదిలక్ష్మి, నాగవేణి, రమణమ్మ, స్వప్న, రాధ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి



టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రమా దశాత్తు చెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన తూర్పు నాయుడుపాలెం గ్రామం జాతీయ రహదారి చెరువు వద్ద సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం మండలంలోని తూర్పు రాయుడుపాలెం గ్రామానికి చెందిన జజ్జర నందు19 ఆటో నడిపే వ్యక్తిని తెలిపారు. మృతుడు నందు గురు వారం రాత్రి 10 గంటల సమయంలో తూర్పు నాయుడుపాలెం జాతీయ రహదారి వద్ద గల విగ్రహాల పక్కన బహిర్భూమికి వెళ్లి అనంతరం చెరువులో దిగి పరిశుభ్రం చేసుకునే క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి ఈత రాక మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం ఉదయం మృతుడు నందు శవాన్ని చెరువులో నుండి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై ఖాదర్ బాషా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైసిపీ నుండి టీడీపీ లో చేరిక



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కా ర్యాలయం నందు తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు కావూరి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో దరివాదకొత్తపాలెం గ్రామానికి చెందిన 16మంది వైసిపీ నాయకులు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చేతులమీదుగా తెలుగుదేశం పార్టీ కండువ కప్పుకొని పార్టీ లోకి చేరారు. నియోజకవర్గంలో రోజు రోజుకు వలసల పర్వం కొనసాగుతూ ఉంది.ప్రతిపక్ష నాయకుడి నడవ డిక అధికార పక్షంలో గుబులు రేపుతున్నాయి. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామాలలో పర్యట నలు చేస్తుంటే అపూర్వ స్పందన లభిస్తోంది. దీనిలో భాగంగా దరివాదకొత్త పాలెం గ్రామనికి చెందిన సుమా రు 16 మంది ఈ రోజు టీడీపీ బాపట్ల నియోజకవర్గ బాధ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో టీడీపీ లో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధి కార పార్టీ లో ఉన్న నాయకుడు ప్రవర్తన వలనే ఇలా టీడీపీ లో చేరాల్సిన వొచ్చింది అన్నారు.వర్మ న్యాయక త్వము లో తాము నిబద్ధతతో నడుస్తామన్నారు.టీడీపీ విజయం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అక్కల అయ్యప్ప రెడ్డి,ఆసోది వెంకన్న రెడ్డి, మంచాల సుబ్రహ్మణ్యం రెడ్డి, మంచాల సాంబి రెడ్డి,ఆసోది వీరారెడ్డి, ఆవుల సుబ్బయ్య, పిట్టు రామ కృష్ణారెడ్డి, ఆసోది శ్రీనివాసరెడ్డి, దుండి వెంకటేశ్వర్లు రెడ్డి, ఆసోది కనక రెడ్డి, కుంచాల పోలిరెడ్డి, కోకి శివా రెడ్డి, మంచాల రవీంద్ర రెడ్డి, మరుప్రోలు శ్రీకాంత్ రెడ్డి, పెట్టు గణేష్ రెడ్డి, అక్కల కనకారెడ్డి పాల్గొన్నారు.

# టిడిపితోనే ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధి సాధ్యం



## డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో 35కుటుంబాలు చేరిక

## మండలంలో టిడిపిలోకి వలసలు ప్రారంభం

## సమావేశంలో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం జరుగుతుందని చంద్రబాబుపై నమ్మకంతో ప్రజలు తెలుగుదేశం వైపు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి చెందిన సంగిశెట్టి వెంకటేశ్వర్లు, పాకల మాల్యాద్రి, సంగిశెట్టి సుబ్బయ్య, బాలయ్య, సంగిశెట్టి తిరుపతయ్య తదితర 35 కుటుంబాలు డాక్టర్ ఉగ్ర సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి టిడిపిలో చేరినవారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో జరిగిన సమావేశంలో డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ సైకోపాలనకు ప్రజలు విసుగుచెంది టిడిపి అధినేత విజనరీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడుపై నమ్మకంతో తెలుగుదేశంలో చేరుతున్నారని రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలుచేయాలంటే టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలు విశ్వసించి తెలుగుదేశం ప్రభుత్వస్థాపన కోసం ఎదురు చూస్తున్నారని ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు జనసేనపార్టీని కలుపుకుని రాబోవు ఎన్నికల్లో మండలం నుండి అత్యధిక మెజారిటీ సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యేగా నన్ను, యంపిని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ ఒకకుటుంబం అని చిన్నపెద్ద తేడాలేకుండా పార్టీలో ప్రతిఒక్కరికి సముచిత స్థానం ఉంటున్నదని తెలుగుదేశంలో కొత్తగా ఎవరైనా చేరవచ్చునని అందరినీ కలుపుకొని సమన్వయంతో వందరోజులు కష్టపడి అవినీతి ఆరాచక దోపిడీ వైసిపి సైకో ప్రభుత్వాన్ని సాగనంపి రామరాజ్య స్థాపనకు కృషిచేయాలని టిడిపి శ్రేణులకు తెలిపారు. అదేవిధంగా జనవరి అయిదవ తేదీన అధినేత చంద్రబాబు నాయుడు కనిగిరి వస్తున్నారని పార్లమెంట్ పరిధి భారీబహిరంగసభ నిర్వహిస్తున్నట్లు రాష్ట్రంలో ఎన్నికల శంఖారావం కనిగిరి బహిరంగసభ నుండి ప్రారంభిస్తున్నట్లు బహిరంగ సభను విజయవంతం చేయాలని చంద్రబాబునాయుడుకు నియోజకవర్గ అభివృద్ధికి సంభందించి వెలుగొండ ప్రాజెక్టు, తాగునీరు సాగునీరు, ట్రిపుల్ ఐటీ, నిమ్జ్, రైల్వేలైన్ ప్రతిపాదన చేద్దామని అధికారం చేపట్టిన తరువాత నిధులు మంజూరుతో నియోజకవర్గం అభివృద్ధి చెందుతున్నదని ప్రతిఒక్కరూ కష్టపడండి పనిచేయండి టిడిపిని గెలిపించండి అని తెలిపి కొత్తగా చేరినవారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉగ్ర, మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ శ్రీరాంపద్మావతి, ఉప సర్పంచ్ పి.నరసయ్య, నాయకులు యన్.సి. మాలకొండయ్య, టి.పి.అల్లూరయ్య, బొబ్బూరి రమేష్, షేక్ అబ్దుల్లా, జి.వెంకటరామరాజు, పి.రవికుమార్, ఎ.రామకృష్ణంరాజు, తోటచిన్నా, పి.రవిచంద్ర, బండారు వెంకటరామయ్య, జె.లక్ష్మీదేవి, సంగిశెట్టి రమేష్, యస్‌యస్ వాసు,గోపి, పలువురు మండల పట్టణ నాయకులు, పార్టీలో చేరిన సంగిశెట్టి వెంకటేశ్వర్లు, పోకలమాల్యాద్రి, యస్ తిరుపతయ్య, సంగిశెట్టి సుబ్బయ్య, ఈపూరు లక్ష్మయ్య, మన్నేపల్లి వెంకటయ్య, బాలయ్య, తోట వెంకటేశ్వర్లు, ఊసా మౌలయ్య, తోట మౌలయ్య, యస్. హజరత్, ముస్తాఫా(నల్లమడుగుల), మనోహర్, యస్.రవణయ్య, జె.నారాయణమ్మ, అజయ్, సుబ్బు, షరీఫ్,వి. నవీన్, కొమ్మి చినరాయుడు పలువురు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందిన పత్రిక 'సూర్య'

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలో ఉగ్ర





పామూరు, మేజర్‌న్యూస్: విలువలతో కూడిన జర్నలిజం నేటి సమాజానికి ఎంతో అవసరం అని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సూర్య పామూరు రిపోర్టర్ ఉప్పుగండ్ల రమేష్ నేతృత్వంలో శుక్రవారం కనిగిరిలో 2024 నూతన సంవత్సర నేటి దినపత్రిక 'సూర్య' క్యాలెండర్‌ను డాక్టర్ ఉగ్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాసే ఏకైక పత్రిక సూర్య అన్నారు. అన్ని రంగాలలో తనదైన శైలిలో వార్త కథనాలను అందించాలన్నారు. వార్తలు పారదర్శకంగాను వాస్తవ కథనాలను ప్రచురించి సమాజ హితానికి మీడియా పాడుపడాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న నేటి దినపత్రిక సూర్య కొత్త ఏడాదిలో కూడా అదే ఉరవడితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య పామూరు రిపోర్టర్ ఉప్పుగండ్ల రమేష్, హనుమంతునిపాడు, పీసీపల్లి, వెలిగండ్ల రిపోర్టర్లు బాదుల్లా, తిరివీది చంద్రశేఖర్, నరసింహారావు, టిడిపి నేతలు గుంటుపల్లి దశరథ రాములు, రాచమల్ల శ్రీనివాసులు రెడ్డి, కోటపాటి శేషయ్య, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, గాయం కృష్ణారెడ్డి, జక్రయ్య, భాస్కర్ రెడ్డి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐగా ఎంపికైన వాసవి డిగ్రీకళాశాల విద్యార్థి ఖాసిం వలి



కంభం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంభం వాసవి డిగ్రీ కళాశాల నందు చదివిన గన్నెపల్లి గ్రామానికి చెందిన షేక్.మౌలాబి, ఇమామ్ సాహెబ్ కుమారుడు షేక్. ఖాసింవలి కంభం వాసవి డిగ్రీ కళాశాల యందు 2013 - 2016 నందు డిగ్రీ చదివి, ఆర్మీ, కోచింగ్ తీసుకుంటూ, ఎస్ఐ పోటీ పరీక్షలలో పాల్గొని ఈ నెల 22 తేదీన విడుదలైన ఎస్సై పరీక్షా ఫలితాలలో 243 మార్కులు సాధించి, ఎస్ఐగా ఎంపికయ్యాడు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థికి కళాశాల అధినేత గోళ్ల సుబ్బరత్నం (బాబు) ఘనంగా శాలువతో సత్కరించారు. ఇంకా ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కళాశాల ప్రిన్సిపాల్ కూనా రాము, అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలిపారు.

# కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక శివసదనము నందు2024 నూతన క్యాలెండర్ మండల



కాపు సంఘం గౌరవ అధ్యక్షులు వేమా దాసయ్య ఆవిష్కరణ జరిగినది. ఈ కాపు సంఘం గౌరవ అధ్యక్షులు వి.దాసయ్య మాట్లాడుతూ కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో మంచిది అని తెలిపారు. క్యాలెండర్ కేతి మురళి కమ్మ వెంకటేశ్వర్లు, చల్లా సుబ్బారావు, శాసనాల చలమయ్య, గుర్రాల ప్రసాదు, చిన్న, పండు రామిశెట్టి, కిష్టయ్య, కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన జిల్లా అధ్యక్షులు రియాజ్‌కు ఘన సన్మానం

పామూరు, మేజర్‌న్యూస్: జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌ను జనసేన నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. శుక్రవారం ఒంగోలులో జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు. పీసీపల్లి మండలంలోని పెద్ద ఇర్లపాడు గ్రామంలో జరిగే స్విచ్ ఆన్ కార్యక్రమంపై నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్‌తో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి యలమందల రహీముల్లా, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి రామిశెట్టి సునీల్, పెద ఇర్లపాడు జనసేన పార్టీ వార్డు మెంబర్ మాదాసు రమేష్, వెలిగండ్ల, సి.ఎస్.పురం, హనుమంతుని పాడు మండలాల అధ్యక్షుడు తాతపూడి ప్రవీణ్, జానపాటి రాజశేఖర్, పలువురు పాల్గొన్నారు.

# 25 కోట్లు ఎక్కడ జగన్‌మోహన్‌రెడ్డి

## - ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో బాబుషూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. 20వ వార్డులోని పోస్టాఫీస్ సెంటర్, పార్కురోడ్డు, నందావారి వీధి ప్రాంతాలలో టిడిపి కందుకూరు నియోజవకర్గం ఇన్‌చార్జ్ ఇంటూరినాగేశ్వరరావు ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ, మినీ మేనిఫెస్టో ను వివరించారు. ఆయన మాట్లాడుతూ దొంగచేతికి తాళాలు అప్పగించడమే గతంలో చేసిన పెద్దతప్పు. దాని ఫలితంగానే రాష్ట్రం అధోగతి పాలైంది. రాజధాని ఏది అంటే చెప్పలేని దుస్థితిలో ఉన్నాం. అభివృద్ధి లేదు, అప్పులు 10 లక్షల కోట్లకు చేరాయి. బిడ్డల భవిష్యత్తు చీకటిమయం చేసిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కందుకూరులో అభివృద్ధి అన్న మాటే లేదు అన్ని వర్గాలను మోసం చేసిన ఘనుడు స్థానిక ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి అని విమర్శించారు. కందుకూరుకు పాతిక కోట్లు ఇస్తానని జగన్మోహన్ రెడ్డి ప్రకటించి ఏడాదిన్నర కావస్తోంది. వాటిలో ఎన్ని కోట్లు విడుదల చేయించారని అడిగితే ఎమ్మెల్యే నోరు విప్పడం లేదు. మాయ మాటలు చెప్పి మోసం చేయడంలో అక్కడ జగన్మోహన్ రెడ్డి, ఇక్కడ మహీధర్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అని ఆరోపించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు వడ్లమూడి చెంచు నారాయణ, నాయకులు, పార్టీ నాయకులు చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, చుండూరి శీను, ముచ్చు వేణు, షేక్ సలాం, సవిడిబోయిన వెంకటకృష్ణ,ముప్పవరపు వేణు తదితరులు పాల్గొన్నారు..

## 32 మద్యం బాటిల్స్ స్వాధీనం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి వద్ద నుండి మద్యం బాటిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని వేంపాడు గ్రామంలో బెల్ట్ షాప్ ఏర్పాటు చేసి మద్యం విక్రాయిస్తున్న వేణు అనే వ్యక్తిని ఎ.ఎస్.ఐ పవన్ కుమార్ అదుపులోకి తీసుకున్నారు. అయన వద్ద నుండి 32 మద్యం క్వార్టర్ బాటిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిండుతుడిని కోర్టులో హాజరు పరుస్తామని పోలీస్‌లు తెలిపారు.

# 'బిసీ కులగణన చేస్తానని మాట తప్పిన జగన్ '



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని విద్యార్థి జేఏసీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ యూ.నాగేశ్వర రావు మాట్లాడుతూ దేశంలో కుక్కలకి, నక్కలకి ,పులులకి,సింహాలకి, చెట్లకి సైతం లెక్కలు ఉన్నాయి కానీ దేశానికి వెన్నెముక అయినటువంటి బీసీల లెక్క లేకపోవడం చాలా దారుణమైన విషయమని అన్నారు. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆగమేగాల్లో బీసీ కులగనణ చేస్తానని, జీవోలు, జిల్లా కలెక్టర్లతో మీటింగ్‌లు నిర్వహించి రాష్ట్రంలో వరదలు వస్తున్నాయి, తాత్కాలికంగా బీసీ కులగనణ ఆపివేస్తున్నానని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో వరదలు ఆగిపోయి దాదాపుగా చాలా రోజులు అయింది. ఇప్పటికి కూడా రాష్ట్రంలో కులగనణ ప్రారంభించకపోవడం చాలా దారుణమైన విషయమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో బీసీల కులగణన ప్రారంభించక పోతే వచ్చే ఎన్నికల్లో ప్రస్తుత ప్రభుత్వానికి తగిన గుణపాఠం బీసీలు చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలను ఓట్లుగానే చూశారు తప్ప బీసీలను అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని ఇప్పటికి బీసీ సంక్షేమ హాస్టల్ ఎస్సీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు సరైన వసతులు లేక హాస్టల్ లో కూడా మానివేస్తున్నారని ప్రభుత్వం లెక్కలకు మాత్రం బీసీలకు ఎస్సీలకు న్యాయం చేస్తున్నామని చెప్పి ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి యువత ఉద్యోగాల యొక్క పక్క రాష్ట్రాలకి వలస వెళ్తున్నారని బీసీ కులగడం ద్వారా రాజకీయంగా చైతన్యవంతులు అవుతారు అన్న బీసీలు అక్కస్సుతోనే జగన్మోహన్ రెడ్డి వాయిదా వేశారని రాయపాటి జగదీష్ అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నగర అధ్యక్షులు కరుణాకర్ సూర్య శ్రీకృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యకు విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో దీర్ఘకాలికంగా ఉన్న నీరు, విద్యుత్తు సమస్యలకు శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 3వ వార్డు శంఖవరంలో సమస్యా పరిస్కారంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ పర్యటించగా వార్డు ప్రజలు నీరు, విద్యుత్ సమస్యతో బాధపడుతూ ఉన్నామని ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ స్పందించి వార్డులో డీ బోర్స్ ద్వారా ఇంటింటికి కుళాయి నీరు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే లో ఓల్టేజ్ ద్వారా విద్యుత్ అంతరాయం కలుగుతుందని ప్రజలు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు విద్యుత్ అధికారులు పిలిపించి వార్డులో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కనుక నూతన విద్యుత్తు ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరగా సానుకూలంగా స్పందించి నూతన విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వర రావు, వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫ్ ఉద్దీన్, వైసీపీ నాయకులు పెన్నా ఏడుకొండలు, సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి పతకం ఖాయం

### సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళనకు జనసేన సంఘీభావం



ఒంగోలు, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె 10వ రోజుకు చేరింది. కలెక్టరేట్ వద్ద జరుగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళనకు జనసేన మద్దతు పలికింది. జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, జనసేన నేతలు దీక్షా శిబిరంలో కూర్చొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు. జనసేన టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మీ న్యాయమైన డిమాండ్స్‌ను మా పెద్దలతో చర్చించి నీకు న్యాయం చేస్తానన్నారు. ఫ్యాప్టో రాష్ట్ర అధ్యక్షులు శ్రావణ్‌కుమార్ మాకు సంఘీభావంగా విచ్చేసి సమగ్ర శిక్షలో ఉన్నటు వంటి అన్ని విభాగాల వారికి వెంటనే చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లు ఏవైతే ఉన్నావో అవన్నీ కూడా పరిష్కరించాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే స్టేట్ మెడికల్ యూనియన్ జనరల్ సెక్రెటరీ తాళ్లూరి వెంకటేశ్వర్లు మనకు మద్దతుగా ఈ ప్రభుత్వంలో ఎవరికి న్యాయం జరగట్లేదు. ఎవరిని పట్టించు కోవట్లేదు కాబట్టి సమగ్ర శిక్షలో ఉన్నటువంటి అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఉమామహేశ్వరి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు చైల్డ్‌కేర్ లీవ్‌లు ఇవ్వాలని, వారికి వేతనంతో కూడినటు వంటి మెడికల్ ఇవ్వాలని కోరారు అవ్వాలి. ఒంగోలు డివిజన్ రాంనగర్ హై స్కూల్ కాంప్లెక్స్ సోషల్ ఉపాధ్యాయులు అందరూ కలిసి పదివేల రూపాయలు ఆర్థిక సహకారం అందించడం జరిగింది. జడ్.పి.హెచ్.ఎస్ ఆలూరు కొత్తపట్నం మండలం ఉపాధ్యాయులు అందరూ కలిసి పదివేల రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. అలాగే బిటఎ రాష్ట్ర అధ్యక్షుల వెంకట్రావు రూ.5000లు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఈరోజు సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే ర్యాలీగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు కార్యాలయానికి వెళ్లి జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి వారికి మా న్యాయమైన డిమాండ్లు ఏవైతే ఉన్నావో అవన్నీ ప్రభుత్వానికి తెలియపరచి మాకు న్యాయం చేయమని జేఏసీ వారు కోరారు అలాగే కేజీబీవీ వారికి ఇచ్చినటువంటి షోకాజ్ నోటీసులను కూడా వెంటనే ఉపసంహరించుకోవాలని అడగడం జరిగింది వారు ప్రభుత్వం ఏదైతే చెప్తుందో మేము అదే చేస్తాము అని సార్ తెలియజేశారు. కేజీబీవీ షో కాస్ నోటీసులకు నిరసనగా సమగ్ర శిక్ష ఆఫీసు ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ కూర్చొని నినాదాలు చేశారు వెంటనే కేజీబీవీ ఉద్యోగుల షోకాస్ నోటీసును ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు మరియు సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావుపాల్గొన్నారు.

## తలసేమియా బాలుడికి రక్తదానం

### 69 సార్లుకు చేరిన మక్కెన థామస్ రక్తదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: తలసే మియా వ్యాధితో బాధపడుతున్న బాలుడికి ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్ మరో సారి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. శుక్రవారం రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలుడికి అక్కడికి వెళ్లి రక్తం ఇచ్చారు. దీంతో థామస్ ఇప్పటి వరకు 69సార్లు రక్తదానం చేసినట్లు తెలియజేశారు. రక్తదానంపై యువతలో చైతన్యం సరిగా లేక రక్తం చేసేందుకు స్వచ్ఛందంగా యువత ముందుకు రాని పరిస్థితి. దీంతో బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు అరకొరగా ఉండే దుస్థితి. సకాలంలో సరిపడా రక్తం అందక ఎందరో ఆపదలో ఉన్న వారు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితులు నేడు చూస్తున్నారు. కాని ఐదు పదుల వయస్సులో కూడా యువతలో చైతన్యం రగిలించేలా 69 సార్లు స్వచ్ఛందంగా రక్త దానం చేసి సమాజానికి కనువిప్పు కల్గిస్తున్న మక్కెన థామస్‌కు యావత్తు సమాజం సలాం కొట్టాలి. ప్రభుత్వం బాధ్యతగా గౌరవించాలి.

## జగన్ ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తా

### ఎస్ఎన్ పాడు, వైపాలెంలో అవకాశం ఇవ్వండి

### మీడియాతో హైకోర్టు న్యాయవాది యదాల కిషోర్ బాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశిస్తే సంతనూతలపాడు కాని యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని హైకోర్టు న్యాయవాది యదాల కిషోర్ బాబు వెల్లడించారు. శుక్రవారం ఒంగోలులోని మౌర్యలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పలు విషయాలు మాట్లాడారు. తాను సంతనూతలపాడు నియోజవకర్గ వాసిని. గత 35 సంవత్సరాల నుండి హైకోర్టు న్యాయవాదిగా పని చేస్తున్నాను. వైఎస్ కుటుంబంతో నాకు అనుబంధం ఉందని, వైఎస్ఆర్ ఆశీస్సులతో కలిసి అప్పటి కాంగ్రెస్‌లో చేరానని తెలిపారు. అనంతరం వైఎస్ జగన్‌తో కలిసి పాద యాత్రలో పాల్గొన్నానని తెలిపారు. జగన్ సుపరిపాలన చూసి తాను ఆయన పాలనలో ప్రజాప్రతినిధిగా ఉండాలని ఆశపడుతున్నాను, అందుచేతనే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అధిష్టానం ఆదేశిస్తే సంతనూతలపాడు లేకా యర్రగొండ పాలెం నియోజకవర్గాల నుండి పోటీ చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యేలను కాదు...జగన్‌ను మార్చేద్దాం....

### కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్



ఒంగోలు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో దృష్ట్యా ఎమ్మెల్యేలను మారుస్తున్న సిఎం జగన్మోహన్‌ని చూస్తే హాస్యాస్పదంగా ఉందని, రాష్ట్ర ప్రజలంతా జగన్‌ను మార్చాలని చూస్తుంటే, వారేమో ఎమ్మెల్యేలను మార్చడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ ఎద్దేవా చేశారు. శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా జగన్ ప్రభుత్వ విధానాలను తీవ్ర స్థాయిలో తప్పుపట్టారు. తన బొమ్మ చూసి 151 ఎమ్మెల్యేలు గెలిచారు అని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి, 175కి 175 వస్తాయి అని చెప్పుకునే ముఖ్యమంత్రి, సుమారు 50మందికి టిక్కెట్లు ఎందుకు మారుస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ప్రతి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రూ 40 కోట్లు, ప్రతి ఎంపీ అభ్యర్థి రూ.180కోట్లు డిపాజిట్ చేయాలని ప్రతిపక్షాలని తిట్టాలని ముఖ్యమంత్రి చెప్పడం చూస్తుంటే ముఖ్యమంత్రి మానసిక పరిస్థితి సరిగా లేదని అర్థమవుతుందన్నారు. పకాశం జిల్లాలో ఎస్సీ వైసీపీ ఎమ్మెల్యేలతో ఇన్చార్జిలతో జగన్మో హన్‌రెడ్డి ఒక ఆట ఆడుకుంటు న్నాడని, పదేపదే నియోజకవర్గాలు మారుస్తూ ఎస్సీ నియోజకవర్గ ఆశావాహులను ఆర్థికంగా కుదేలు చేస్తున్నాడని జగన్మోహన్ రెడ్డికి మంచి పద్ధతి కాదు అని సతీష్ తెలియజేశారు. అధికారంలో ఉండే ఈ మూడు నెలలైనా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని వైసీపీలో టిక్కెట్ల రాని ఎమ్మెల్యేలు ఎంపీలుకి కాంగ్రెస్ మీ మాతృ పార్టీ అని అందులో చేరడానికి తలపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఏఐసిసి అధ్య క్షులు మల్లికార్జున కర్గే యువ నేత రాహుల్ గాంధీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఇప్పటికే ఆహ్వానం తెలిపారని, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం దిశగా కాంగ్రెస్ అభివృద్ధికి నాంది పలుకుతామని ధీమావ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనూహ్య విజయాలు సొంతం చేసుకోబోతుందని రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తెచ్చేది ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే సతీష్ తెలిపారు.

## బాలికల కబడ్డీ పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుచున్న ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా శుక్రవారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ బాలికల కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. ఆడుదాం అంధ్ర క్రీడల్లో కబడ్డీ ఆడుతున్న బాలికలను పరిచయం చేసుకొని వారిని అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్క క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హతతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని ఉత్తమ అవార్డులను తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్య రావు, కౌన్సిలర్ దేవరాజు, వైసీపీ నాయకుడు దాసరి మురళి కృష్ణ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి, దేశరక్షణ కాంగ్రెస్ కే సాధ్యం

**-మాజీ కేంద్రమంత్రి జెడి శీలం**



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా అభివృద్ధి జరగాలన్న, ప్రతి ఒక్కరికి రక్షణ కావాలన్నా జాతీయ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలులో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి  ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశానికి వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి తాడికొండ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.శీలం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బిజెపికి రామాలయం గుర్తొస్తుందన్నారు. వైసీపీలో ఉన్న వాళ్లంతా కాంగ్రెస్ పార్టీ  వారేనని ఆయన పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర సమపార్ధనకు కాంగ్రెస్ పార్టీ అతిరథ మహారాజులు కృషి చేశారన్నారు. స్వాతంత్రోద్యమ  సమయంలో బిజెపి కి సంబంధించిన ఏ ఒక్కరు పాల్గొనలేదన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు అడుగుజాడల్లో నడవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంట అంజిబాబు, పార్టీ సీనియర్ నాయకులు బోరగ సుబ్బారావు, భట్టిప్రోలు మండల కన్వీనర్ నిజాంపట్నం ఏడుకొండలు, పీసీసీ సెక్రటరీ తోట శివ నాగేశ్వరరావు, పట్టుకోలు పట్టణ పార్టీ అధ్యక్షులు గౌస్ బేగ్, తాడిపత్రి ప్రసాద్ వేమూరు కొల్లూరు, అమృతలూరు చుండూరు మండల కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధులుపై ఆశాలకు, ఏఎన్ఎంలకు అవగాహన

**- సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర కుష్టు నిర్మూలన అధికారి ఏర్పాటు చేసిన కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం ఈనెల ఈనెల 27 నుండి జనవరి 12వ తారీకు వరకు జరుగుతుంది. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంపై గిద్దలూరు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ పట్టణంలోని కోట గడ్డ అర్బన్ హెల్త్ క్లినిక్‌లో ఆశాలకు ఏఎన్ఎంలకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆశలు, వాలంటీర్ల సహకారంతో ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి ఇంట్లోనీ ప్రజల ఆరోగ్య పరిస్థతిని తెలుసుకొని కుష్టు వ్యాది సంబంధించిన అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే వాటి వివరాలను నమోదు చేసుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలియపరచిన తర్వాత డాక్టర్లు చికిత్స అందించి వారికి అవసరమైన మందులను కూడా ఉచితంగా అందిస్తారని ప్రారంభ దశలోనే కుష్టు గుర్తించడం ద్వారా కుష్టు వ్యాధిని నయం చేసి అంగవై కల్యం రాకుండా చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డిపిఎంఓ శ్రీనివాసరెడ్డి, కోటగడ్డ అర్బన్ క్లినిక్ డాక్టర్ మహబూబ్ షరీఫ్, సూపర్వైజర్లు మల్లికార్జున్ రెడ్డి, సుధా రాణి, రాజ్యలక్ష్మి, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అంగన్వాడీల పట్ల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు ఖండించాలని అంగన్వాడీలకు తమ మద్దతు తెలపాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులో అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 18 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. చర్చల పేరుతో పిలిచి మమ అనిపిస్తున్నారే తప్ప, శాశ్వత పరిష్కారం గురించి ఎవరు నోరు మెదపడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని ఆయన కోరారు. సమ్మెలో సిఐటియు నాయకులు బంకా సుబ్బారావు, ఆదిలక్ష్మి, ధనలక్ష్మి, అంగన్వాడీలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# మాజీ మంత్రి మండలంలో విస్తృత పర్యటన



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్:  భట్టిప్రోలు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్సలు పొందుతున్న పలువురు తెలుగు దేశం పార్టీనాయకులు, కార్యకర్తలను, పలువురు మృతి చెందిన  నాయకుల, కుటుంబ సభ్యులను, నాయకులను,రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ పొ్య లీట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు శుక్రవారం పరామర్శించారు. పెదలంక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బేతపూడి వీరయ్య సతీమణి దుర్గాదేవి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది.ఆమె కుటుంబ సభ్యులను ఆనందబాబు పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు పెదలంక సాంబశివరావు తల్లి మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు.పెసర్లంక గ్రామానికి చెందిన బోరుగడ్డ రామకోటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన దాసరి నాని కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. చింత మోటు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గోగినేని సుబ్బారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోగా మంత్రి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెల్లటూరు గ్రామానికి చెందిన సింహాద్రి చంద్రమౌళి మరణించిన నేపథ్యంలో నేడు వారి కుటుంబ సభ్యుల పరామర్శించారు. వెల్లటూరు గ్రామానికి చెందిన గుడిపల్లి కుటుంబరావు అనారోగ్యంతో బాధపడుతుండగా ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కుటుంబరావును మాజీ మంత్రి పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన సుగ్గల లక్ష్మీ రాంబాబు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన బట్టిపోలు నాగేంద్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యశాలలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా ఆమెను పరామర్శించారు.

### బాధితుల పరామర్శ

వెల్లటూరు గ్రామానికి చెందిన నంబూరు గంగాధర్ గుప్తా ను పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన పమిడిముక్కల శ్రీనివాసరావు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స అనంతరం ఇంటి వద్ద ఉన్న ఆయనను ఆనందబాబు పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన పొట్లూరి కట్టమ్మ మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. అనారోగ్యంతో ఉన్న గుర్రం మూర్తిని ఇంటి వద్ద పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన పుట్టి మహేష్ ను పరామర్శించారు. పర్యటనలో ఆనందబాబు వెంట పార్టీ నాయకులుమోటూరు పుణ్య శ్రీనివాసరావు, వాకా వెంకటనారాయణ, వేములపల్లి జగన్నాథరావు, కొల్లి రమేష్, పోతార్లంక రాజేష్, క్రాప రవి  పాల్గొన్నారు.

# గిద్దలూరులో శరవేగంగా మారుతున్న రాజకీయాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో 2024లో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో విభిన్నమైన మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. శరవేగంగా రాజకీయ మార్పులు మొదలవుతున్నాయి ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో నిన్నటి మాటగా అన్న వెంకట్ రాంబాబు 2024 సార్వత్రిక ఎన్నికలలో నేను పోటీ చేయబోనని స్పష్టం చేశారు. గిద్దలూరులో పెత్తనదారులదే హవాని వారి ముందు ఏ సామాజిక వర్గం వారు నిలబడలేరని ఆయన స్పష్టం చేశారు. ఈ నియోజకవర్గంలో అర్థం శతకం పైన ఒకే సామాజిక వర్గం పరిపాలించింది. ఈ అర్థ శతకం పరిపాలించిన సామాజిక వర్గానికి నియోజకవర్గ అభివృద్ధి అనేది పట్టదు ఆ సామాజిక వర్గం చెందిన వారు అభివృద్ధి కోసమే వారు నిరంతరం కృషి చేశారు. నేను గిద్దలూరు నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలంటే ఆ సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వకూడదు ఇందులో బీసీలు, ముస్లిం మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీలు అధిక జనాభా ఉన్నారు. ఇంతవరకు ఈ సామాజిక వర్గాలకు ఎమ్మెల్యే పదవి వచ్చిన దాఖలాలు లేవు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కేవలం ఓట్ల కోసం నాఎస్సీలు, నా బీసీలు, నా ఎస్టీలు అని ఓట్ల కోసం సవతి ప్రేమ చూపిస్తున్నారు. ఇదే వైఎస్ కుటుంబం మీద గిద్దలూరు నియోజకవర్గం ప్రజలు ఎంతగానో నమ్మకం పెట్టుకున్నారు 2004, 2014, 2019 వైఎస్ కుటుంబం మీద అభిమానంతో ఓట్లు వేసి గెలిపించిన గిద్దలూరు ప్రజలకు చేసింది ఏమి లేదు ఒక నమ్మకద్రోహం తప్ప ఈ ప్రాంతంలో తాగునీరు లేదు సాగునీరు లేదు సరైన హాస్పిటల్ లేవు ఒక్కటంటే ఒక్కటి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లేదు ఒక మార్పు మొదలుపెడదాం ఒక్క అవకాశం మన బీసీ ఎస్సీ ఎస్టీలకు అవకాశం ఇద్దాం మార్పు మొదలుపెడదాం ఇంకా ఎన్నాళ్ళు రాజరికం చేద్దాం రాజ్యం కోసం పోరాడుదాం. మన నినాదం కూడు గుడ్డ గూడు కాదు విద్య వైద్యం రాజ్యాధికారం కావాలి మొదలుపెడదాం బీసీవై పార్టీని అధికారంలోకి తెద్దాం ఈ మార్పు గిద్దలూరు నియోజకవర్గంలో నుంచే మొదలు కావాలిలి పెత్తనదారులపై పోరాడుదాం గెలుద్దాం. గిద్దలూరు నియోజకవర్గంలో వైసీపీకి అభ్యర్థులు లేనట్టుగా పక్క నియోజకవర్గం నుంచి తీసుకొస్తున్నారు. ఒక్కసారి ఆలోచించండి మన నియోజకవర్గంలో ప్రజలు లేరా లేక పాలించడానికి మనకు చేతకాదు మన బీసీవై పార్టీకి ఓటు వేద్దాం బీసీవై పార్టీకి  అవకాశం ఇద్దాం జై బోడె రామచంద్ర యాదవ్ అని అన్నారు.

# సామాజిక భవనం ఏర్పాటు చేయాలని వినతి



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో సామజిక భవనం ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య దళిత సంఘాల నేతలు వినతిపత్రంను అందచేశారు. దర్శి నగర పంచాయతీ కౌన్సిలర్ సమావేశంలో రాష్ట్ర దళిత సేన,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్యకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు జి.ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్లో తమ సొంత భూమిగా చదును చేసుకొని వెంచర్లు వేసుకొని అమ్ముకుంటుంటే అధికారులు పట్టినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దర్శి అద్దంకి రోడ్డులో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ ఇతరుల ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా పొదిలి రోడ్లో వాగు పోరంబోకు భూములను సుమారు 14 సెంట్లు భూమిని సెంటు మూడు లక్షలు లెక్కన అమ్ముకొని సొమ్ము చేసుకోవడం జరిగింది అని, నగర పంచాయతీలు ప్రభుత్వ భూములు అన్యక్రాంతమవుతున్న అధికారులు పట్టించుకోవటం బాధాకరం అన్నారు. జిల్లాలో మన పక్కన ఉన్నటువంటి పొదిలి, అద్దంకి, చీమకుర్తి తదితర మండలాల్లో అంబేద్కర్ సామాజిక భవనం ఉన్నప్పటికీ దర్శి నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములు ఉన్నా సంబంధిత అధికారులకు అనేకసార్లు అర్జీలు ఇచ్చిన పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. సమస్యపై నగర పంచాయతీ చైర్మన్ పిచ్చయ్య సానుకూలంగా స్పందించి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ అన్నవరం వెంకటేశ్వర్లు, మిర్యాల ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారంటీ నిర్వహించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజ కవర్గ టీడీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షు లతో, క్లస్టర్ ఇంచార్జిలతో మండల సెక్రటరీలతో సమావేశంను సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్.విజయ్ కుమార్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి మాట్లాడు తూ నియోజకవర్గంలో ప్రతి బూత్‌లలో బాబు ష్యూరి టీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించి టెలిగ్రామ్ బాట్‌లో రిజిస్ట్రేషన్ చేసి ఈ కార్యక్రమంను తొరగా పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, గొల్లపూడి సుబ్బారావు, తేళ్ల మనోజ్ కుమార్, మండవ జయంత్ బాబు, మద్దినేని హరిబాబు, క్లస్టర్ ఇంచార్జిలు గుమ్మడి సాయి బాబా, ఇవరం గోవింద్, దేవబత్తిన ప్రసాద్, రావి శ్రీనివాసరావు, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, పుట్టా బ్రహ్మయ్య, మద్దినేని చైతన్య, సెక్రటరీలు అవనిగడ్డ శేసయ్య, ముత్తనపల్లి రామలింగయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు. శుక్రవారం ఒంగోలులో సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో పత్రిక సమావేశంలో నవరత్నాలు ఒమేనిపెస్టో ంజగన్ రెడ్డి పాదయాత్ర హామీల అమలులో 85శాతం ఫెయిల్, నవరత్నాలు నవమో సాలయ్యాయి అని సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్.విజయ్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, గొల్లపూడి సుబ్బారావు, తేళ్ళ మనోజ్ కుమార్, మండవ జయంత్‌బాబు, మద్దినేని హరిబాబు, క్లస్టర్ ఇంచార్జిలు గుమ్మడి సాయిబాబా, ఇవరం గోవింద్, దేవబత్తిన ప్రసాద్, రావి శ్రీనివాసరావు, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, పుట్టా బ్రహ్మయ్య, మద్దినేని చైతన్య, సెక్రటరీలు అవనిగడ్డ శేషయ్య, ముత్తనపల్లి రామలింగయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మత్తు పదార్ధాల వ్యతిరేక ఉద్యమ పోస్టర్ల ఆవిష్కరణ



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఐడియల్ యూత్ మూవ్మెంట్ (ఐవైయమ్) ఆధ్వర్యంలో మరలి రాదు జీవితం అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్త మత్తు పదార్ధాల వ్యతిరేక ఉద్యమాన్ని ఈనెల 29 నుండి జనవరి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఐవైయం రాష్ట్ర కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం సబ్ కలెక్టర్ మీనా కుమార్ చేతుల మీదుగా పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. యువతలో నైతికత జాగరణ, అవగాహన కల్పించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని సబ్ కలెక్టర్ మీనా కుమార్ ఐవైయమ్ సంస్థ సభ్యులను కొనియాడారు.లి ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ దేశానికీ వెన్నెముక అయిన యువత డ్రగ్స్, మద్యానికి బానిసలుగా మారి అమూల్యమైన జీవితాలను నిర్వీర్యం చేసుకుంటున్నారు. జాతీయ నేర గణాంకల నివేదిక (ఎన్.సి.ఆర్.బి) రిపోర్ట్ ప్రకారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం, మద్యపాన వ్యసనం వల్ల 2021లో రాష్ట్రంలో 8067 ఆత్మహత్యలు నమోదు అయ్యాయని, ఈ జాబితాలో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ఆరవ స్థానంలో వుంది. దేశంలో 70-80 శాతం మహిళలపై నేరాలు మద్యపానం కారణంగా సంభవిస్తున్నాయి. 3 కోట్ల 56 లక్షల మంది భారతీయ యువకులు మాదక ద్రవ్యాల వాడకంతో నేరాల పెరుగుదలకు కారకులవుతున్నారు. ఇలాంటి తరుణం లో యువత కు మత్తు పదార్ధాల నుండి దూరం చేసి వారికి బాధ్యత యూత పౌరులుగా తీర్చిదిద్దడమే ఐవైయమ్ భావిస్తుంది. యువత 31 డిసెంబర్ రాత్రి మద్యం సేవించి బైక్ రైడింగ్ చేస్తూ ఆక్సిడెంట్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మన ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో తెలియజేసిన విధంగా ప్రభుత్వం మద్యాన్ని వెంటనే నిషేదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షులు సికిందర్, ఐవైయమ్ మాజీ రాష్ట్ర నాయకులు అయూబ్ ఖాన్, ఐవైయమ్ పట్టణ కార్యదర్శి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: శ్రీకొప్పరపు వెంకటకృష్ణ నిలయం రీడింగ్





రూమ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ మానసిక వికలాంగుల విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని అన్నారు. మానవతా దృక్పథంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని సబ్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. సందర్భంగా సబ్ కలెక్టర్ మానసిక వికలాంగుల విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీకే నిలయం అధ్యక్షులు డాక్టర్ ఐ.బాల సుబ్బారావు, సెక్రెటరీ గుంటక సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం, సహాయ కార్యదర్శి యం.మోహన్ రెడ్డి, కోశాధికారి మల్లికార్జునరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేసిన రీడింగ్ రూమ్ కమిటీకి స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్కే భాను కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సబ్ కలెక్టర్‌కు వినతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ తరుపున గిద్దలూరు పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కి అందచేసిన వినతి పత్రాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ ఆఫీస్‌కి రెఫర్ చేయడం జరిగిందని



తెలుసుకొని నూతన సబ్ కలెక్టర్ రాహుల్ మీనాని మర్యాద పూర్వకంగా కలిసి వేగవంతం చేయాలని కోరడం జరిగింది. సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, పట్టణ కార్యదర్శి ఎం. రమణ, బి.ప్రసాద్ పాల్గొనడం జరిగింది. మాతో పాటుగా మార్కాపురం కన్వీనర్ పివి కృష్ణా రావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.రమణ రావు, మార్కాపురం పట్టణ బీజేపీ అధ్యక్షులు పి.రామచంద్ర పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మెలను విరమింపచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి హనీఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 12 నుండి అంగన్వాడీలు, 20నుండి సర్వ శిక్షా అభియాన్ ఉగ్యోగులు 26 నుండి మునిసిపల్ కార్మికులు వారి న్యాయమైన సమస్యల పరిస్కారం కోసం సమ్మెలో వున్నారని వారి సమస్యలు పరిస్కారం చేయాలని కోరారు. శుక్రవారం సీపీఎం మండల పార్టీ సభ్యుల సమావేశం పంగులూరి కృష్ణయ్య భవన్‌లో పార్టీ మండల నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు అధ్యక్షతన జరిగినది. హనీఫ్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు, మండల కమిటీ సభ్యులు క్రిస్టిపాటి చిన్నపరెడ్డి, తోట్టెంపూడి రామారావు, బెజవాడ శ్రీను, కొల్లూరి వెంకటేశ్వర్లు, కుమ్మిత శ్రీనివాసులురెడ్డి, శీలం ఆదినారాయణ, బొడ్డు ఓబులేసు, బొజ్జా వీరాంజనేయులు, చిట్టేల కొండయ్య, పులి ఓబులారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# వినియోగదారుల తోపులాట

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని క్లబ్ రోడ్ నందు గల భారత్ గ్యాస్ ఆఫీసులో వేలిముద్ర వేయడానికి వీనియోదరులు అందరూ ఒకేసారి రావడంతో తోపులాట కారణంగా గ్యాస్ ఆఫీసులో వేలిముద్రలు సేవలకు అంతరాయం కలిగింది. ట్రాఫిక్ సమస్యలకు కూడా అంతరాయం కలిగినది. ఈ సమస్యను గ్రహించిన భారతీయ జనతా పార్టీ నాయకులు మట్టిమల్ల పుల్లయ్య, పిడతల రమేష్ రెడ్డి, దూదేకుల బాదుల్లా, బడకురవ పాండు యాదవ్, గ్యాస్ ఆఫీస్ అధికారులతో చర్చించి సంప్రదించిన తరువాత 31.03. 2024 వరకు సమయం ఉన్నదని ఆ విషయాన్ని ఆఫీసు బయట ఒక ప్రకటన ద్వారా తెలియజేయమని గ్యాస్ ఆఫీస్ వారిని బిజెపి నాయకులు కోరడం జరిగినది. అదేవిధంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేష్‌తో మాట్లాడి ట్రాఫిక్ సమస్య, వినియోగదారుల సమస్యను పరిష్కారం చేయడం జరిగింది. మహిళల తోపులాటని పోలీసు వారి సహకారంతో క్రమబద్ధీకరించి ఈ సమస్యను పునరావృతం కాకుండా ఆఫీస్ వారిని కోరడం జరిగినది. గిద్దలూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.



# 4వ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న రాష్ట్ర వ్యాప్తి సమ్మె నాలుగవ రోజు కొనసాగింది. సమ్మెలో భాగంగా శుక్రవారం గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉరితాళ్లతోటి ఉరివేసుకొని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్



ఉపాధ్యక్షులు మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర సందర్భంగా తిరిగినప్పుడు మున్సిపల్ కార్మికులకు అనేక రకాల హామీలు ఇచ్చారని ఆ హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గిద్దలూరు నగర పంచాయతీ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉరివేసుకొని నిరసన తెలియజేస్తున్నామని అన్నారు. సమాన పనికి సమాన వేతనం కాంట్రాక్ట్ ఔట్సైడ్స్ ఉద్యోగస్తులు రెగ్యులరేషన్ ఇంజనీరింగ్ కార్మికులకు ప్రిస్కిల్ తాలవెన్సు కోవిడ్ వరదల సందర్భంగా తీసుకున్న కార్మికుల పేర్లు ఆప్కాస్‌లో చేర్చాలని డిమాండ్లతో చేస్తున్న సమ్మె పరిష్కరించకుంటే సమ్మెను ఇంకా ఉదృతం చేస్తామని అన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు డి.సుందర రావు, ఎం.మురళి, పి.పాపయ్య, రోజమ్మ, డి.వెంకటయ్య, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చెయ్యాలి

**- యంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ డిమాండ్**

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజుల నుండి మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా మువ్మెంట్ ఫర్ పీస్, జస్టీస్ (యంపిజే) నేడు వారికి సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా యంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారికి సంఘీభావం తెలిపి మాట్లాడుతూ అధికారం రాక ముందు నేటి సీయం జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల వారికి హామీలు ఇవ్వడం జరిగిందని కాని అధికారంలోకి వచ్చి దాదాపు ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇచ్చిన హామీలను పట్టించుకోక పోవడంతో అన్ని రంగాల వారు రోడ్లపైకి వచ్చి వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తున్నారని, ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని ఎద్దేవా చేశారు. కార్మికులను రెగ్యులరైజ్ చేసేంతవరకు ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని ఆయన కోరారు. కార్మికులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున హెల్త్ అలవెన్సులను ఇచ్చి వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లేదంటే ప్రజలు నీరు, వీధి లైట్లు లేక ఇబ్బందులు గురి కావల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యంపిజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రసూల్, జిల్లా అద్యక్షులు షేక్ ఖాశిం, జిల్లా సహాయ కార్యదర్శులు పి.మహబూబ్ ఖాన్, షేక్ గౌస్ బాషా, పట్టణ అద్యక్షుడు షేక్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చకపోతే ఉరేసుకుంటాం



చీరాల రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే మరణమే శరణ్యమని ఉరివేసుకుని మరణిస్తామని మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఉరితాడు బిగించుకుంటూ ధర్నా కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు ఎన్ బాబురావు మాట్లాడుతూ గురువారం ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పట్ల ప్రభుత్వం స్పష్టత ఇవ్వనందున నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్నామని అన్నారు. మున్సిపల్‌కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్య క్రమంలో నూతలపాటి రాజు, ఎడ్లూరు సింగయ్య, మానికల శంకర్, గూడూరు కోటేశ్వరి, బడుగు కుమారి, బి విజయమ్మ, తిరుపతమ్మ, యశోధ, సుబ్బమ్మ, గూడూరు శిరీష, పద్మ, జేఏసీ నాయకులు చిమటా వీరస్వామి, షేక్ బాజిబాబు తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్( ఏపీటీఎఫ్) తాళ్లూరు మండల శాఖ ఆధ్వర్యంలో 2024వ సంవత్సరం నూతన



క్యాలెండర్, డైరీ, సిఎల్ లెటర్ ప్యాడ్స్‌లను తాళ్లూరు మండల విద్యాశాఖ అధికారి జి.సుబ్బయ్య శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తాళ్లూరు ఏపీటీఎఫ్ మండల శాఖ గౌరవ అధ్యక్షులు పొలం రెడ్డి సుబ్బారెడ్డి, అధ్యక్షులు గండూరి నాగరాజు, కొమ్మినేని శేషు, రామకృష్ణ, పుష్పలత, భాగ్యలక్ష్మి, శ్రీమన్నారాయణ, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ వేడుకల్లో ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చెరుకుపల్లె తిరుపతిరెడ్డి, మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి బ్రదర్స్ సిఎస్



పురం పట్టణంలో నిర్మించిన నూతన గృహప్రవేశ వేడుకల్లో కనిగిరి మాజీఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సత్యనారాయణస్వామి వ్రతపూజా కార్యక్రమంలో తీర్థప్రసాదాలు స్వీకరించడి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆడుదాం-ఆంధ్రతో పండుగ సందడి

చీరాల, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆడుదాం-ఆంధ్రా ఆటల పోటీలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో పండుగ సందడిని తెచ్చిందని రాష్ట్ర వైసీపీ మహిళా అధ్యక్షురాలు పోతుల సునీత అన్నారు. వేటపాలెం మండలం సెయింటాన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆడుదాం-ఆంధ్ర ఆటల పోటీలను ఎమ్మెల్సీ పోతుల సునీత వైసీపీ సీనియర్ నాయకుడు పోతుల



సురేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోతుల సునీత మాట్లాడుతూ గ్రామ వార్డు, సచివాలయాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బ్యాట్మింటన్ తదితర పోటీలను సీఎం జగన్మోహనరెడ్డి సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కళాశాల సిబ్బంది తదితరులున్నారు.

## తెలుగుదేశంలో చేరిన గ్రామవాలంటీర్

సి.ఎస్.పురం,మేజర్‌న్యూస్: మండలంలోని నల్లమడుగుల సచివాలయంలో గ్రామవాంటీరుగా విధులు నిర్వహిస్తున్న షేక్ ముస్తాఫా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరాడు. ఈ సందర్భంగా స్థానిక మండల టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మ నబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) ఆధ్వర్యంలో జరిగిన కార్య



క్రమంలో వాలంటీర్ షేక్ ముస్తాఫాకు తెలుగుదేశం కండువా వేసి సాదరంగా ఆహ్వానించి టిడిపి అభివృద్ధికి కష్టపడాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అసమర్థ పాలనకు విసుగుచెంది టిడిపిలో చేరుతున్నారని తెలిపి వాలంటీర్ ముస్తాఫాను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. టంగుటూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ధర్నా చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల ధర్నా శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ స్వామి దీక్ష చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 18 రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు అలుపెరుగని ప్రభుత్వంపై పోరాటం చేయడం అభినందనీయం అన్నారు. అంగన్వాడీ కార్యకర్తల జీతాలు పెంచాలని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో అంగన్వాడీ కార్యకర్తల జీతాలు పెంచారు అని అదేవిధంగా ఆంధ్రాలో కూడా అంగన్వాడీ కార్యకర్తల జీతాలు పెంచితే బాగుండేది అన్నారు. అంగన్వాడి యూనియన్ నాయకులకు, రాష్ట్ర ప్రభుత్వం మధ్య చర్చలు జరిపినప్పుడు సంబంధిత శాఖ మంత్రి లేకపోవడం దురదృష్టకరమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుటకు తమ నాయకుడు చంద్రబాబు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కే విజయ్ కుమార్, నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, ధర్నాసి బ్రహ్మానందం, కామని నాగశ్రీను, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత



జిల్లా యూనియన్ నాయకురాలు అన్నపూర్ణ అంగన్వాడీ కార్యకర్తల దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ ఐసిడిఎస్ నిధులు పెంచి అంగన్వాడి వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనము అమలు చేసి, పదవి విరమణ అనంతరం ఐదు లక్షలు గ్రాట్యూటి ప్రభుత్వం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మోజస్, అంగన్వాడి యూనియన్ నాయకురాళ్లు బి.శేషమ్మ, పీ.క్రాంతి, సుభాషిని, జి.ప్రసన్న, కె.హేమలత, వై.విజయ, నిర్మల, డి.సునీత, శ్రీలక్ష్మి, ఏ.జ్యోతి, టంగుటూరు, సింగరాయకొండ, జరుగుమల్లి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## భైరవకోన దేవస్థానం ఆదాయం రూ.8,53,538లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన దేవస్థానం ఆదాయం 8,53,538 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దు రమణారెడ్డి,ఇఓ నర్రా నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం దేవస్థానం ఆవరణలో దేవాదాయ అధికారుల పర్యవేక్షణలో చైర్మన్ సిద్దురమణారెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో హుండీ, టికెట్ల లెక్కింపు జరిగినది. ఈసందర్భంగా హుండీ ద్వారా 4,27,673



రూపాయలు, కార్తీకమాసం పూజా టికెట్ల ద్వారా 4,25,865 రూపాయలు మొత్తం కలిపి 8,53,538 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్, ఇఓ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా దేవస్థానంనకు కార్తీకమాసం సందర్భంగా ఆదాయం వచ్చినట్లు భక్తులు దాతలు భైరవకోన అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారి సత్యనారాయణ, ఇఓ నారాయణరెడ్డి, చైర్మన్ సిద్దు రమణారెడ్డి, సిద్దువెంకటరెడ్డి, నల్లమడుగుల యంపిటిసి యం.ఆర్. నారాయణరెడ్డి, బి.వి. సుబ్బారెడ్డి, అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## మా సమస్యలు పరిష్కరించండి సారూ

కారంచేడు, మేజర్‌న్యూస్: ఎన్నో యేళ్ళు నుంచి చాలీ చాలని జీతాలతో జీవితాలను లాక్కొస్తున్న మా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు సీఎం జగనన్నను వేడుకుంటున్నారు. మండలంలోని



కుంకలమర్రు గ్రామం సచివాలయం వద్ద శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తలు మోకాళ్ళపై నలబడి ఆందోళణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు కొండయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండి పడ్డారు. అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను పరిష్కరించేంత వరకు నిరవధిగా పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీలక్ష్మి, క్రీస్తు రాజ్యం, రాధా, మేరీ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోవిలంపాడులో ఆడుదాం ఆంధ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి క్రీడారంగంలో గ్రామస్థాయి నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీయడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా శుక్రవారం మండలంలోని కోవిలంపాడు సచివాలయం



పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శీలంవారిపల్లె మిట్టపాలెం గ్రామానికి చెందిన క్రీడాకారులకు క్రికెట్ పోటీలను ప్రారంభించిన సర్పంచ్ ఖాదరబీబుజ్జి మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి క్రీడలలో రాణించే క్రీడాకారులను మరింత అభివృద్ధి చేసి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు సచివాలయం సిబ్బంది గ్రామస్థాయిలో అవగాహన కల్పించి క్రీడలలో పాల్గొనే విధంగా కృషిచేయాలని క్రీడలలో పాల్గొను క్రీడాకారులు గెలుపు ఓటములను సమానస్థాయిలో తీసుకుని సోదరభావంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బుజ్జి, పంచాయితీ కార్యదర్శి మహేష్, బి.జాన్ బాబు, ఖాజా, అంకయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కంది పంటకు రూ.7వేలు మద్దతు ధర



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: కంది పంటకు ప్రభుత్వం 7వేలు రూపాయలు మద్దతు ప్రకటించినది అని కంది సాగుచేసిన రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 7వేల రూపాయలకు కందులు అమ్ముకోవచ్చుని ఏడిఏ బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని పెద్ద ఉల్లగల్లు గ్రామంలో శుక్రవారం కందుల అమ్మకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడిఏ బాలాజీ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కందుల అమ్మకానికి పాటించవలసిన నాణ్యత ప్రమాణాలను, తేమశాతం గురించి వివరించారు. ఎఓ ఫరుక్ మాట్లాడుతూ రబీలో పంటలు సాగుచేసిన రైతులు ఆర్‌బికేల ద్వారా పంట నమోదు చేయించుకోవాలని, పంట నమోదుకు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకంతో ఆర్బికేలకు వెళ్లి విఏఎల్ ద్వారా పంట నమోదు చేయించుకోవాలని కోరారు. దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త తూము వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కంది ఇతర పంటల సస్యరక్షణ చర్యల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విఏఏ ఆంజనేయులు, ఎంపీ ఈవో నరేంద్ర, రైతులు పాల్గొన్నారు.

## ముస్లిం యువత రాజకీయాల్లో ఉన్నత స్థానానికి చేరుకోవాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: అన్నీ రంగాలతో పాటు రాజకీయ రంగంలో కూడా ముస్లీం యువత రాణించాలని సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా కందుకూరు నియోజకవర్గం ప్రెసిడెంట్ షేక్ ముజీబ్ ఆకాంక్ష



వ్యక్తం చేశారు. సామాజిక ఆర్థిక సాంస్కృతిక రంగాలలో రాణిస్తూనే రాజకీయాలు అవగాహన చేసుకోవాలి అని అన్నారు. ఇటీవల వైయస్సార్ సిపి పార్టీ తరపున యువజన విభాగం జిల్లా సెక్రటరీగా ఎన్నికైన షేక్ మహబూబ్ బాషా కు అభినందనలు తెలియజేశారు. మరింత ఉన్నత స్థాయి కి ఎదగాలని కోరుకుంటూ దుశ్శాలువను కప్పి మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమం షేక్ రసూల్, షేక్ సలీం, షేక్ మాబూబ్ బాషా, షేక్ మునాఫ్, షేక్ జాహిద్, షేక్ మసూద్, షేక్ రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన 10 ముస్లిం కుటుంబాలు

కందుకూరు, మేజర్‌న్యూస్: ఉలవ పాడు గ్రామానికి చెందిన 10 ముస్లిం కుటుంబాలు శుక్రవారం తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరినాగేశ్వరరావు సమ క్షంలో తెలుగుదేశం పార్టీలోచేరారు. వారికి ఇంటూరినాగేశ్వరరావు పార్టీ కండు వాలు వేసి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన





వారిలో ఉలవపాడు కు చెందిన షేక్ బాబు ఆధ్వర్యంలో షేక్ రఫీ, షేక్ ఖాజాహుస్సేన్, షేక్ అహమ్మద్, షేక్ ఖాదర్ బాషా, షేక్ సుల్తాన్ బాషా, షేక్ షాబు, షేక్ సుల్తాన్ బాషా, షేక్ ఇబ్రహీం, షేక్ సుభాని కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుకున్న మైనారిటీలు, జగన్ ప్రభుత్వం వచ్చాక ఏమేమి కోల్పోయామో గుర్తించారని అన్నారు. అప్పట్లో కార్పొరేషన్ రుణాలు, విదేశీవిద్య, దుల్హన్, రంజాన్ తోఫా లాంటి పథకాల ద్వారా మేలు జరిగిందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు పార్టీ నాయకులు షేక్ కరీం, షేక్ ఖాదర్, షేక్ బాజీ, బొడ్డు ప్రసాద్, పోలుబోయిన శ్రీనివాసులు, రాచగర్ల శివకుమార్, కొప్పోలు రవితో పాటు కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ వేలు ముద్దర్ల ముఠాను పట్టుకున్న పోలీసులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: భారతదేశంలో సాంకేతిక నైపుణ్యంతో ప్రజలకు నిత్యం అవసరమైన కంప్యూటర్ పరిజ్ఞానం ద్వారా వివిధ రకాల పనులు ప్రజలకు సేవలందిస్తుంటారు. ఈ నేపద్యంలో ఆధార్ కార్డు ద్వారా వేలిముద్రలు మార్చి అక్రమంగా డబ్బు సంపాదిస్తున్న ఓ ముఠాను త్రిపురాంతకం పోలీసులు పట్టుకున్న వైనము శుక్రవారం తెలిసింది. త్రిపురాంతకం పోలీసులు కదనం ప్రకారం కంప్యూటర్ పరిజ్ఞానంతో వేలు ముద్రలు మార్చి ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ద్వారా మార్చి ప్రభుత్వాన్ని చట్టాన్ని తప్పుదోవ పట్టిస్తున్న ఓ ముఠా విషయాన్ని పోలీసులకు సమాచారంఅందింది. ఈ విషయాన్ని త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పాపారావు ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై బి సుదర్శన్ తన సిబ్బందితో మండలంలోని మేడప గ్రామంలో అక్రమాలకు పాల్పడుతున్న ముఠాపై దాడి చేసి పట్టుకున్నారు. ఈ ముఠాలో మండలంలోని మేడపి గ్రామానికి చెందిన షేక్.జానీ భాష. దోర్నాల మండలాలకు చెందిన దేశావత్ నాయక్ తండ్రి శ్రీను నాయక్ మావు టూరి సుగాలి తండా అర్ధవీడు మండలం షేక్ మదార్ వలి తండ్రి చిన్న సుభాని అను అనువారు ఈఅక్కను పద్ధతులకు పాల్పడుతున్న వైనాన్ని త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పాపారావుకు సమాచారం అందగా వెంటనే ఒక పథకం ప్రకారం ఎస్సై సుదర్శన్‌ను




సిబ్బంది రెడ్యానాయక్ మరికొందరితో దాడి చేసి మేడపి జానీ భాష ఇంటి వద్ద కంప్యూటర్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. వీరు చేస్తున్న అక్రమాలకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుదర్శన్ తెలిపారు ఇలాంటి అక్రమాల వల్ల నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి రావాల్సిన అనేక రకాల పథకాల ద్వారా న్యాయం చేకూరడం లేదని అందుకు సమగ్రమైన దర్యాప్తు చేసి కఠినంగా శిక్షించేందుకు తమ వంతుగా దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సుదర్శన్ తెలిపారు.

## ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ వీరమల్లు

కందుకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలుకూరు గ్రామంలో పలుకూరు నుండి పంట వారి పాలెం వెళ్లే దారిలో సైడ్ కాలువ లేకపోవడంతో కాలనీవాసులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సర్పంచ్ వీరమల్లు శ్రీను సమస్యను ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. ఎమ్మెల్యే సూచనలతో అధికారులు రహదారి ఏర్పాటు, సైడుకాలువ ఏర్పాట్లు చేశారు. సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే మానుగుంట మహీదర్ రెడ్డి కి, సర్పంచ్ వీరమల్లు శ్రీనుకు ప్రజలు అభినందనలు తెలిపారు. సర్పంచ్ వీరమల్లు శ్రీను మాట్లాడుతూ ఎమ్మెల్యే మానుగుంట మహీదర్ రెడ్డి అండదండలతో, ప్రజల సహకారంతో, స్థానిక నాయకుల ప్రోత్సాహంతో మా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతున్నానని ఆయన అన్నారు.



## ఆదివారం పోతురాజు స్వామి గుడి వద్ద నెల పొంగళ్ళు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని పోతురాజు స్వామి వారి గుడి వద్ద నెల పొంగళ్ళు కార్యక్రమం జరుగుతుందని గ్రామ దేవతల వారసత్వ ధర్మకర్త దివి లింగయ్య నాయుడు తెలిపారు. ఈనెల 31వ తేది ఉదయం పది గంటలకు ముత్తరాశి పాలెం ఆచార దేవర ఇంటి వద్ద మొదలై పోతురాజు స్వామి గుడి వద్ద పొంగళ్ళు చెల్లించెదరని చెప్పారు.



పోతురాజు స్వామి గుడి వద్ద అభివృద్ధికి సహాయ సహకారం అందిస్తున్న అముదాల పల్లి ఆదినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడికొండ శివకుమారి ఇరువురికి దివి లింగయ్య నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. గుడి వద్ద గ్రానైట్, స్టీల్ రైలింగ్, మరియు బోరు, పార్కింగ్ టైల్స్ ఏర్పాటుకు సహకారం అందించారని వారిని అభినందించారు. నూతనంగా ఏర్పాటు చేసిన నీటి బోరును ప్రారంభించారు. కార్యక్రమంలో మాదాల మాల్యాద్రి, పల్నాటి చెన్నయ్య, మంగపాటి కృష్ణయ్య, గుర్రం మల్లిఖార్జున, ఆదినారాయణ, గోవర్ధన్, పంది మాల్యాద్రి, గుబ్బరబోయిన రామరాజు, రంగయ్య లు పాల్గొన్నారు.

## అద్దంకి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చేబ్రోలు రవిచంద్ర చారి

పంగులూరు, మేజర్ న్యూస్: పంగులూరు కు చెందిన చేబ్రోలు రవిచంద్ర ను అద్దంకి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కేసన్న శంకర్రావు ప్రకటించారు. పర్చూరులో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన్న శంకర్ నియోజకవర్గ అధ్యక్షులుగా చేబ్రోలు రవిచంద్రకు నియామక పత్రం అందజేశారు.జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు జువ్వ శివరాం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కేసన్న శంకర్రావు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా బీసీలందరూ ఏకతాటి మీద రావాలని ఆయన పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో





అద్దంకి నియోజకవర్గానికి అనుభవిజ్ఞనటువంటి చేబ్రోలు రవిచంద్ర చారిని అద్దంకి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా కేసన్న శంకర్ రావు జిల్లా అధ్యక్షులు శివరావు గారు చేతుల మీదుగా నియమాకా పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రవిచంద్ర ఆచారి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో కూడా బీసీ కమిటీలు వేసి బీసీలు సామాజికంగా రాజకీయంగా చైతన్యవంతం అయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ జిల్లా లీగల్ సెల్ సలహాదారుడు నటరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు జొన్నోజుల వెంకటేశ్వరరావు జిల్లా గౌరవ అధ్యక్షులు తాతయ్య , బీసీ నాయకులుపాల్గొన్నారు

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### - టిడిపి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వేమూరి రామయ్య

పీసీపల్లి, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య 2024 నూతన సంవత్సర టిడిపి క్యాలెండర్ ను శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఆవిష్కరించారు. 2023 సంవత్సరానికి ముగింపు పలుకుతూ 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఎన్టీఆర్ పాటో మరోపక్క మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి మండల



అధ్యక్షులు వేమూరి రామయ్య ఫోటోలతో క్యాలెండర్ ను అత్యాధునిక హంంగులతో ముద్రించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేమూరి రామయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముందస్తుగా మండల ప్రజలకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మూలె సత్తిరెడ్డి, కోమటిగుంట్ల వీరయ్య, ఏనుగంటి నాగేంద్రబాబు, వీరపనేని పెద్దన్న, ముప్పవరపు మాచర్ల, గుంట గాని జోసెఫ్, బద్దిపూడి ఎబినేజర్, కొనేజన బ్రహ్మయ్య, చొప్పవరపు మల్యాద్రి, వీరపనేని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన షేక్ రియాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేటి దిన పత్రిక సూర్య - 2024 నూతన క్యాలెండర్‌ను ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ ఆవిష్కరించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జనసేన బృందంతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించి జనసైనికులకు అందజేశారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ సంచలన కథనాలతో ప్రభుత్వాన్ని మేల్కొలుపుతున్న సూర్య పత్రికా కొత్త సంవత్సరంలో కూడా ఇదే ఒరవడితో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రజా మన్ననలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రిపోర్టర్ కోటి, ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్, జనసేన జిల్లా నాయకులు కల్యాణ్ ముత్యాల, రాజేష్, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.






# సార్వత్రిక ఎన్నికలకు స్ట్రాంగ్ రూములను సన్నద్ధం చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో సిఈవో ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాబోయే సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లావ్యాప్తంగా ఉన్న స్ట్రాంగ్ రూములను సందర్శించి వాటికి అవసరమైన మరమ్మతులు చేపట్టి సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సి.ఈ.ఓ.) ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ ఇందులో పాల్గొన్నారు. క్లెయిమ్స్ పరిష్కారం, పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన, వి. వి. ప్యాట్ల డెమో ప్రదర్శన, తదితర అంశాలపై సి.ఈ.ఓ ఆరా తీశారు. అనంతరం ఈ అంశాలపై ఈ.ఆర్.ఓ.లతో కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. స్ట్రాంగ్ రూములపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. పి.ఓ., ఏ.పి.ఓ., ఓ.పి.ఓ.ల వివరాలను సత్వరమే సేకరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్లలో అవగాహన పెంచేలా గుర్తించిన ప్రాంతాలలో వి.వి. ప్యాట్ల డెమో కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. అవసరమైన పోలింగ్ కేంద్రాలలో వికలాంగులు, ఓటర్లకు అవసరమైన ర్యాంపులు ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోపాలు లేకుండా దృష్టి సారించాలని చెప్పారు. పెండింగ్ క్లెయిమ్‌లను కూడా త్వరగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఒంగోలు, కనిగిరి ఆర్.డి.ఓలు విశ్వేశ్వరరావు, జాన్ ఇర్విన్, ఈ.ఆర్.ఓ.లు లోకేశ్వరరావు, నారదముని, వరకుమార్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అరాచక పాలన అంతం.. రాష్ట్ర అభివృద్ధి తథ్యం

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**
**ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పార్టీలో చేరికలు**
**పూనూరు, ఇంకొల్లులో 40 కుటుంబాలు చేరిక**



పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలోకి వలసల పర్వం జోరందుకుంది. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు తెలుగుదేశం పార్టీలోకి క్యూ కడుతున్నారు. ఇటీవల వరుసగా పలు గ్రామాల నుంచి నేతలు ఆ పార్టీలో చేరేందుకు ఉత్సాహం ప్రదర్శిస్తు న్నారు. తాజాగా గురు,శుక్రవారం పూనూరు ఇంకొల్లు గ్రామాలకు చెందిన 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. నాయకులంతా సమన్వయంతో పనిచేసి పసుపు జెండాను రెపరెపలాడించాలన్నారు. ప్రజల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలకు రూపకల్పన చేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. అరాచకపాలన అంతం కోసం ప్రజలంతా తెలుగుదేశం పార్టీతో కలిసి రావాలన్నారు.

**పూనూరు నుంచి తెలుగుదేశం పార్టీలో చేరికలు**

పూనూరు చెందిన వైఎస్ఆర్సిపి చెందిన నాయకులు పెద్దనపుడి మండల అధ్యక్షుడు రంగయ్య చౌదరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పావులూరి శివాజీ, వంకాయల పాటి సుబ్బారావు, కావూరి హనుమంతరావు, వీరాంజి, లోకేష్, చిన్న సుబ్బయ్య, ఆదయ్య, వెంకట్రావు, పాలపర్తి శీను, పరశురాం, గోపి, కాశి, సుబ్బయ్య, గోవిందు, బ్రహ్మయ్య, పాలపర్తి హనుమంతరావు, శంకర్, శివరాంలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

**ఇంకొల్లు నుంచి....**

ఇంకొల్లు మండలం టౌన్ లో వడ్డిరాజుల కాలనీకి చెందిన 20 కుటుంబాలు పార్టీ నాయకులు నాయుడు హనుమంతరావు గుంజి వెంకటరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. చేరిన వారిలో కొమెర రవీంద్ర,తన్నీరు గురవయ్య, చిమ్మెటి వీరయ్య, గుంజి సుబ్బారావు,జి పోతురాజు, కుంచాల గోవింద్,గుంజి వెంకట రాయుడు, గుంజి రవి,బి సుబ్బారావు, తన్నీరు ప్రశాంత్, గుంజి వెంకటస్వామి,గుంజు మూర్తయ్య, కొవ్వూరి కోటేశ్వరరావు, తన్నీరు చెంచురామయ్య, గుంజి చిరంజీవి, గుంజి రాఘవరావు,గుంజి కిషోర్, కుంచాల అయ్యగారు తదితరులు ఉన్నారు.

**అన్నదాతలకు చంద్రన్న భరోసా**
**అధినేత చంద్రబాబు హామీ మేరకు రూ.5 లక్షలు అందజేసిన ఏలూరి**

తుఫాను ప్రభావంతో ఉన్న స్పందన నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు పర్చూరు నియోజకవర్గంలో పర్యటించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు అన్నదాతలకు హామీ ఇచ్చారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న అన్నదాతలను ఓదార్చి రైతులకు అండగా ఉంటానని బరోసా ఇచ్చారు. అధినేత హామీ మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తరపున తెలుగుదేశం పార్టీ పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ నేతలు ఐదుగురు రైతులకు రూ. ఐదు లక్షల రూపాయలను అందజేశారు.

# అంగన్వాడీల సమస్యలు పట్టని వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

**సమ్మెకు మద్దతు తెలిపిన డాక్టర్ ఉగ్ర**



కనిగిరి, మేజర్‌న్యూస్: సిఐటియు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగ న్వాడీల సమస్యలకు పరిష్కారం కోరుతూ కనిగిరి పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన నిరసన శుక్రవారం 18వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మద్దతు తెలిపారు. డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అంగన్వాడీల వేతనాల పెంపుదల తో పాటు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని మరిచిపోవడం సరికాదని వెంటనే హామీలు అమలు చేయాలన్నారు. అంగన్వాడీల సమస్యలు పట్టని వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన సూచించారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని, నిరంకుశ ధోరణి మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని జిల్లా ఉపాధ్యక్షులు పిసికేశవరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్.సుజాత, సీత, రజిని, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, సౌందర్య, రామ సుబ్బులు, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర, టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, తమ్మినేని వెంకటరెడ్డి, చింతలపూడి తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయి

**బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ**





బాపట్ల టౌన్ మేజర్ న్యూస్: వైసిపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల నియోజకవర్గములోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట,భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నేడు బాపట్ల పట్టణంలోని దేవుడు మాన్యం, బాపట్ల మండలం మూలపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వెళ్లి తెలుగు దేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురుంచి వేగేశన నరేంద్రవర్మ వివరించారు. ఈ సందర్బంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని ఆయన అన్నారు.అభివృద్ధి ధ్యేయంగా పాలన అందించే తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని అన్నారు.బాపట్ల నియోజకవర్గంలోని నిరు ద్యోగులకు ప్రత్యేకంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత తనదని ఆయన హామీ ఇచ్చారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ నాయకుల విగ్రహాల ఆవిష్కరణ

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్ష్మక్కపల్లె ఎంపీపీఎస్ నందు ప్రధానోపాధ్యాయులు కశ్శెట్టి జగన్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసినటువంటి పొట్టి శ్రీరాములు గార్ల విగ్రహాల ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహాల దాత వాసవి క్లబ్



గవర్నర్ వెలుగూరి వెంకట చంద్రశేఖర్ అరుగు నిర్మాణము, రేకుల షెడ్డు, విగ్రహాల పెయింటింగ్ అన్ని ఖర్చులు ప్రధానోపాధ్యాయులు కశ్శెట్టి జగన్ బాబు ఆర్థిక సహకారం చేయడం జరిగింది. విగ్రహావిష్కరణ చేసినవారు వాసవి క్లబ్ గవర్నర్ వెలుగూరి వెంకట చంద్రశేఖర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తర్లుపాడు ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. యంఇఓ 2 అచ్యుత సుబ్బారావు, ఎంపీటీసీ యక్కంటి తిరుపతి రెడ్డి, వాసవి క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ కాలువ నాగేంద్రప్రసాద్, రీజినల్ సెక్రటరీ సూరె కేశవరావు, జోన్ చైర్ పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, వాసవి విజన్ క్లబ్ ప్రెసిడెంట్ గుర్రం రామారావు, సెక్రటరీ పెసల సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ లింగం పూర్ణ చంద్ర పాల్గొన్నారు. స్కూలు ఉపాధ్యాయులు షేక్ అబ్దుల్ షుకూర్, ఎస్ఎంసి చైర్మన్ పెరిక సుందర్ కుమార్, వైస్ చైర్మన్ పొందుగుల శుభకళ, ఇన్చార్జి కొండారెడ్డి, ఇతరులు పాల్గొన్నారు. గ్రామస్తులు వెంకటేశ్వర్ రెడ్డి, మరియదాసు, స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా వైసీపీ సుపరిపాలన

## - గడపగడపలో ఎమ్మెల్యే బుర్రా మధుసూధనయాదవ్

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా పరిపాలన అందిస్తున్నట్లు కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదనయాదవ్ అన్నారు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రెండవరోజు శుక్రవారం మండలంలోని ఉప్పలపాడు సచివాలయం పరిధిలో పుల్లగూరపల్లి పంచాయితీ, ఉప్పలపాడు గ్రామంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా



ముందుగా జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ యంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి అధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఉప్పలపాడు గ్రామంలో నిర్మించిన సచివాలయ భవనం ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు నాయకులు ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగున్నర సంవత్సరాల పాలనలో కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వాటివలన వచ్చిన ఆదాయవనరులు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపి ప్రభుత్వం అవినీతికి తావులేకుండా దళారీ వ్యవస్థ లేకుండా పారదర్శక పాలన అందిస్తూ దేశానికి ఆదర్శంగా చరిత్రలో చిరస్థాయిగా నిలబడే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి కులమతవర్గ పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతికుటుంబానికి అందిస్తున్నట్లు అదేవిధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడానికి గ్రామ వాలంటీర్లను నియమించినట్లు రాష్ట్ర అభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపీకి ప్రజలు అండగా నిలబడి సహకరించి రానున్న ఎన్నికల్లో భారీమెజారిటీ సాధించడానికి సహకరించాలని వైసీపీని ఆశీర్వదించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూధనయాదవ్, జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ యంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, భైరవకోన ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దురమణారెడ్డి,సర్పంచులు యం. ప్రవీణ్ కుమార్,యం.భానుతేజ్, మండల వైసీపీ అధ్యక్షుడు బి.వెంకటయ్య, జిల్లాకార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి,నల్లమడుగుల యంపిటిసి ముడుమాల ఆర్. నారాయణరెడ్డి, వైసీపీ యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, నాయకులు







# మలబార్ 'మైన్' డైమండ్ షో ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్, డైమండ్స్ తమ ఒంగోలు షోరూములో "మైన్ డైమండ్స్" షోని ప్రారంభించింది. మలబార్ గోల్డ్, డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ ఒంగోలు షోరూములో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఈ డైమండ్‌చే వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మలబార్ గోల్డ్, డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు మరియు ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్, డైమండ్స్ ఒంగోలు షోరూంలో 29 డిసెంబర్ నుండి 3 జనవరి 2024 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది అని షోరూం హెడ్ మనోజ్ మైఖేల్ తెలియజేశారు. ఈ ప్రదర్శనలో భాగంగా పాత మైన్ డైమండ్ ఆభరణాల మార్పిడిపై వినియోగదారులు 100శాతం విలువను పొందవచ్చు, కొత్తగా కొనుగోలు చేసిన డైమండ్ విలువపై 25శాతం వరకు తగ్గింపు లభిస్తుంది. 22 కారెట్ల పాత బంగారం మార్పిడి పై 0శాతం తగ్గింపును పొందండి. ధృవీకరించబడిన, బాధ్యతాయుత మూలాల నుండి సేకరించిన వజ్రాలను ఉపయోగించి వజ్రాభరణాలను రూపొందించడంలో నమ్మకం, పారదర్శకత మరియు నాణ్యతకు మలబార్ గోల్డ్, డైమండ్స్ కట్టుబడి ఉంది. 28 దశల్లో నాణ్యత పరీక్షలను నిర్వహించడం ద్వారా, అత్యుత్తమ నాణ్యత గల వజ్రాభరణాలను అందిస్తుంది. 28-పాయింట్ల నాణ్యత తనిఖీ నిర్వహించిన తర్వాత, ప్రతి ఆభరణం స్వచ్ఛతను, అంతర్జాతీయ ప్రమాణాలను నిర్ధారిస్తూ జిఐఎ, ఐజిఐ ధృవపత్రాలను పొందుతుంది. మలబార్ జీవితకాల నిర్వహణ, ఏడాది పాటు ఉచిత బీమ మరియు బైబ్యాక్ హామీ వంటి విలువ ఆధారిత సేవలను అందిస్తుంది. మిరుమిట్లుగొలిపే వజ్రాభరణాల ప్రకాశాన్ని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచడమే ధ్యేయంగా, ఆభరణం యొక్క మొత్తం బరువు, రాళ్ల బరువు, తయారీ వ్యయాన్ని సూచించే ధరల పట్టిక, ప్రతి ఆభరణంతో పాటు ఉంటుంది.

**మలబార్ గోల్డ్, డైమండ్స్...** భారత దేశంలో ప్రముఖ, వైవిధ్యభరితమైన భారతీయ వ్యాపార సమ్మేళనం మలబార్ గ్రూప్ ఫ్లాగ్ప్ కంపెనీ మలబార్ గోల్డ్, డైమండ్స్. భారత దేశంలోని కేరళ రాష్ట్రంలో 1993లో స్థాపించబడిన మలబార్డ్ గోల్డ్, డైమండ్స్, నేడు 12 దేశాల్లో 335కి పైగా షోరూములతో, 14 హెూల్సేల్ యూనిట్లతో పాటు భారతదేశం, కెనడా, మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్, యూకే, యూఎస్ఏ వంటి దేశాల్లో కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు, ఫ్యాక్టరీలతో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉంది. 4.51 బిలియన్ల డాలర్ల వార్షిక టర్నోవర్తో, ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్ల సంస్థల్లో ఒకటిగా పేరుగాంచింది.

# ప్రకాశం జిల్లా రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక

## - ప్రకాశం జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వడ్డే హనుమా రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుర్రా వీరారెడ్డి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ రైతు సంగం ప్రకాశం జిల్లా 13 వ మహాలు నిర్వహించారు.ఈ మహా సభలలో ప్రకాశం జిల్లా రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో అధ్యక్షులుగా వడ్డే హనుమా రెడ్డి,ఉపాడులుక్షులుగా పిల్లి కొండయ్య,ప్రధాన కార్యదర్శిగా వీరారెడ్డి,సహాయ కార్యదర్శి గా బాణాల రామయ్య,కోశాధికారిగా వెంకటేశ్వర్లు,వీరితో పాటుగా మరో 15 నాయకులను ఏన్నుకోడం జరిగింది.అనంతరం ఎన్నిక అయిన నూతన కమిటీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే హనుమ రెడ్డి మాట్లాడుతూ 2023 భూహక్కుల చట్టం 2022 లో తీసుకురావడం జరిగింది.ఈ పథకం వలన రికార్డులో రైతు తమ భూమి నమోదు చేసుకొని 2నెలలు దానిని సాగు చేయకపోయినా పిర్యాదు చేయక పోయినా భూములు కోల్పోవాల్సి వస్తుందన్నారు.ఈ విధానాన్ని గొడవలు సృష్టించే రెవిన్యూ వ్యవస్థకు పూర్తి హక్కులు కల్పించడం అన్యాయం అన్నారు.ఈ వ్యవస్థను నిలువరించేందుకు న్యాయ వ్యవస్థలో కొందరు పోరాటాలు చేస్తూ వున్నారు.ఈ న్యాయమైన హక్కును కలరాయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈ హక్కుపై ఎవరైనా న్యాయపరమైన అంశంపై కోర్టుకు వెళ్లే హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్ట్ ముంపు గ్రామంలో పరిధిలో చేసిన పనులు నాసిరకంగా ఉన్నాయన్నారు.కాల్వలు ఇప్పటి వదిలినా ఒక్క చుక్క కూడా చేరవని కృష్ణ నదిలో నీరులేవని అన్నారు.3 వేల కోట్లు కేటాయిస్తే తప్ప వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి కాదని అన్నారు.కేవలం స్విచ్ నొక్కడనికి టైమ్ సరిపోతుందని



అన్నారు.దీనితో ప్రజలపై పన్నుల బారం పెరుగుతుందని ఇలా చేయడం వలన ఎవరికి ఉపయోగం లేదన్నారు.స్మార్ట్ మీటర్లు బిగించడం సరైన పద్ధతి కాదని వాటిని వెంటనే విస్మరిచలని అన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా సహాయ కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ ప్రకాశం జిల్లా 13 వ రైతు సంఘం మహా సభలు జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ మహా సభలో చేసిన తీర్మానానికి కట్టుబడి ఉంటామని అన్నారు.దేశానికి వెన్నెముక అయిన రైతు,ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పాటు పడతామని అన్నారు.వివిధ ప్రాంతాలనుండి వచ్చిన రాష్ట్ర నాయకులకు,జిల్లా నాయకులకు రైతులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బి.వెంకటేశ్వర్లు, లక్ష్మి రాజ్యం, మలికార్జున, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి, అంతర పాలిటెక్నిక్ కళాశాలల క్రీడలలో ఓవరాల్ చాంఫియన్ పేస్

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ పాలిటెక్నిక్ విద్యార్థినీ, విద్యార్థులు ఈనెల 13వ తేది నుండి 16వ తేది వరకు జిల్లా స్థాయి 26వ అంతర పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా పోటీలు కందుకూరు, ఈతముక్కల గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలల నందు జరిగాయి. ఈ పోటీలలో ప్రకాశం జిల్లాలోని వివిధ కళాశాలల నుండి దాదాపుగా 800 మంది



విద్యార్థినీ విద్యారుధలు పాల్గొన్నారు. ఈ పోటీలలో వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రథమ బహుమతి, కబడ్డీ, చెస్, టేబుల్ టెన్సీన్‌లో ద్వితీయ బహుమతులు, అథ్లెటిక్స్‌లో 1500మీటర్లు, రిలే 1600మీ, 400మీ, జావెలన్ త్రో, 400 మీ రిలేలలో, షాట్ ఫుట్ విభాగాలలో బంగారు, సిల్వర్ పతకాలు సాధించి గేమ్స్, ఓవరాల్ ఛాంపియన్ షిప్ పేస్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో కళాశాల సెక్రటరీ, కరస్పా ండెంట్ డా.యం.శ్రీధర్ పాల్గొని గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పేస్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, సిఎఓ యం.రమణ బాబు, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డా.ఆర్. వీరాంజనే యులు, డీన్ ట్రైనింగ్, పేస్‌మెంట్ రూప ఆకాష్, ఫిజికల్ డైరెక్టర్స్ పాల్గొని ఈ సభను విజయవంతం చేశారు.